నమీబియాతో తలపడేందుకు
సిద్ధమవుతోన్న టీమిండియా





7


మానేరు
# జనత ®
తెలుగు దినపత్రిక ఇది జనం గొంతుక

10.2.2026 మంగళవారం Tuesday | సంపుటి (Volume): 10 సంచిక (Issue) : 292 | పేజీలు : 8 Pages : 8 | వెల : 2 | Published from : Karimnagar


సమస్య ఏదైనా
జనం కోసం జనతా..
ఇదే మా ఆహ్వానం
ప్రజలు, ప్రభుత్వానికి మధ్య వారధి మీడియా
ప్రజా సమస్యలను వెలికితీసి..
వాటి పరిష్కారానికి పునాది వేసేది మీడియా
మీ సమస్య ఏదైనా మీ తరుపున నిలబడి
అటు అధికారులను గానీ,ఇటు రాజకీయ నాయకులను గానీ
నిలదీస్తూ, నిజాన్ని నిగ్గు తేలుస్తుంది జనతా..
రండి..మీ కలాన్ని కదపండి..
మీ గళాన్ని వినిపించండి.
అందరం కలిసికట్టుగా..
"జనతా"తో కలిసి ప్రజా సమస్యలపై పోరాడుదాం..!!
మొక్కవోని దీక్షతో పని చేద్దాం.. తగ్గేదేలే..!
జనం కోసం "జనతా"..

ఔత్సాహికులు..
సంప్రదించాల్సిన మొబైల్ నంబర్.. 7989867251
- ఎడిటర్

# ప్రచార హోరుకు ఫుల్ స్టాప్



## ముగిసిన మున్సిపల్ ఎన్నికల ప్రచారపర్వం

- సోషల్ మీడియా, మొబైల్ ఫోన్లు సైలెంటే
- మూగబోయిన మైకులు..
- చివరి రోజు ప్రధాన పార్టీల నేతల సుడిగాలి పర్యటనలు
- 116 మున్సిపల్, ఏడు కార్పొరేషన్లలో రేపే పోలింగ్
- 2982 వార్డుల్లో 12,930 మంది పోటీ
- 52.50 లక్షల మంది ఓటర్లు
- 8203 పోలింగ్ కేంద్రాల ఏర్పాటు
- ఎన్నికలకు సన్నద్ధమైన అధికార యంత్రాంగం




**జనతా న్యూస్, హైదరాబాద్ :** తెలంగాణ రాష్ట్రంలోని పట్టణ స్థానిక సంస్థల ఎన్నికలకు ప్రచార పర్వం ముగిసింది. చివరిరోజు ఉధృతంగా ప్రచారం సాగింది. కాంగ్రెస్ నుంచి మంత్రులు తమ ప్రాంతాల్లో ప్రచారం నిర్వహించారు. బిజెపి, బిఆర్ఎస్ నేతలు కూడా ప్రచారంలో దూసుకుపోయారు. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న 116 మున్సిపాలిటీలు , 7 మున్సిపల్ కార్పొరేషన్ల పరిధిలో ఎన్నికల ప్రచారానికి తెరపడింది. అధికార , ప్రతిపక్ష పార్టీలు తమ సత్తా నిరూపించుకునేందుకు ఈ ఎన్నికలను సెమీ ఫైనల్స్‌గా భావిస్తున్నాయి. అగ్రనేతల

మిగతా 2 లో

# మున్సిపల్ ఎన్నికల వేళ

### రెండ్రోజులు పాటు మద్యం దుకాణాలు బంద్



2



3

# నాయకత్వ లక్షణం... నిర్భయత్వం!

- ఇతరుల నుంచి నేర్చుకునే వాడే నిజమైన నాయకుడు
- నిర్భయంగా ఉంటాడు.. సొంత దారిని వదులుకోడు
- బాధ్యత తీసుకుంటాడు. మీపైన నమ్మకం పెంచుకోవాలి.

## పరీక్షలను పండుగలా జరుపుకోవాలి

పరీక్షా పే చర్చలో విద్యార్థులకు ప్రధాని నరేంద్ర మోడీ పాఠాలు

నాయకత్వం అంటే ఎన్నికల్లో పోటీ చేయడం కాదు, స్పీచ్లు ఇవ్వడం కాదు, పార్టీలు ఏర్పాటు చేయడం కాదని ప్రధాని నరేంద్ర మోడీ అన్నారు. సోమవారమిక్కడ పరీక్షా పే చర్చ 2026 ఎపిసోడ్ 2లో భాగంగా కోయంబ త్తూర్ (తమిళనాడు), రాయ్పూర్ (ఛత్తీస్గఢ్), దేవ్మోగ్రా (గుజరాత్), గువాహటి (అసోం)లోని విద్యార్థులతో మాట్లాడారు. నాయకత్వం గురించి విద్యార్థులు అడిగిన ప్రశ్నలకు సమాధానాలిచ్చారు.



4

## స్పీకర్ తీరుపై విపక్షాల అసంతృప్తి

- అవిశ్వాస తీర్మానం ప్రవేశ పెట్టే యోచన
- ఖర్గేతో వివిధ పక్షాల నేతల భేటీలో చర్చ

# రెండేళ్ల అభివృద్ధిని చూసి ఓటేయండి

### పట్టణాల అభివృద్ధి కేవలం కాంగ్రెస్‌తోనే సాధ్యం

- 12 ఏళ్ల బిజెపి పాలన, పదేళ్ల బిఆర్ఎస్ పాలన చూడండి
- రాష్ట్రంలో అనేక పథకాలతో అభివృద్ధి, సంక్షేమాన్ని చేపట్టాం
- మోడీకి మున్సిపల్ ఎన్నికలకు సంబంధం ఏమిటో
- తెలంగాణ రూపాయి ఇస్తే.. 42 పైసలే వాపస్ వస్తున్నాయి
- ఉత్తరాది బీహార్, యూపిలతో పోలిస్తే దారుణమైన పరిస్థితి
- దక్షిణాది రాష్ట్రాలపై కక్షగట్టిన ప్రధాని మోడీ
- దక్షిణాది సొమ్ముతో ఉత్తరాది రాష్ట్రాలకు సోకు
- ఇద్దరు కేంద్రమంత్రులు కిషన్ రెడ్డి, బండి సంజయ్‌లు ఏం చేస్తున్నట్లు
- మీడియా సమావేశంలో గణాంకాలతో వెల్లడించిన సీఎం రేవంత్ రెడ్డి



మున్సిపల్ ఎన్నికల్లో అధికార కాంగ్రెస్‌కు ఓటేయాలని, దీంతో మున్సిపాలిటీల్లో అభివృద్ధికి ప్రభుత్వానికి అవకాశం ఉంటుందని సిఎం రేవంత్ రెడ్డి పిలుపునిచ్చారు. పదేళ్ల బిఆర్ఎస్ పాలన, 12 ఏళ్ల మోడీ పాలన, రెండేళ్ల కాంగ్రెస్ పాలనను బేరీజు వేసుకుని అభివృద్ధికి పట్టం కట్టాలన్నారు. మున్సిపల్ ఎన్నికల ప్రచారం ముగిసిన వేళ సిఎం రేవంత్ రెడ్డి సోమవారం సాయంత్రం మీడియాతో మాట్లాడారు. 2

## పదేళ్లలో చేయని అభివృద్ధి ఇప్పుడెలా చేస్తారు

- మున్సిపల్ ఎన్నికల్లో ప్రజా మద్దతు మాకే
- మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి ధీమా



.. వివరాలు 2లో

## రాష్ట్రంలో పెరిగిన అత్యాచారాలు, హత్యలు

- మున్సిపల్ ఎన్నికల తరవాత పన్నుపోటు
- రేవంత్‌పై ఎంపి డికె ఆరుణ ఆరోపణలు



.. వివరాలు 2లో

# రెండేళ్ల తరవాత మళ్లీ అధికారం మాదే



- పాలన చేతకాక...హామీలను అటకెక్కించారు
- హామీల అమలుకు నిలదీస్తూనే ఉంటాం
- భూపాలపల్లి ప్రచారంలో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్

3

రేవంత్ రెడ్డికి పాలన చేతకావడం లేదని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ విమర్శించారు.రెండేళ్ల తర్వాత ఎగిరేది గులాబీ జెండానే అని ధీమా వ్యక్తం చేశారు. కేసీఆర్‌ను తిట్టినోళ్లు ఎక్కడ దాక్కున్నా వదిలిపెట్టమని హెచ్చరించారు. మా కార్యకర్తల జోలికొస్తే ఊరుకోమని స్పష్టం చేశారు. ఎన్నికల ప్రచారానికి చివరి రోజు భూపాలపల్లిలో కేటీఆర్ మున్సిపల్ ఎన్నికల ప్రచారం నిర్వహించారు.

## రెండేళ్ల పాలనలో కాంగ్రెస్ చేసింది శూన్యం



3

- 420 హామీలు ఇచ్చి ఒక్క హామీనీ అమలు చేయలేదు
- మెదక్ పర్యటన అంటూనే వణుకుతున్న రేవంత్
- దుబ్బాక ప్రచారంలో సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్ రావు




## ముగిసిన జిహెచ్ఎంసి పదవీకాలం

### మేయర్ విజయలక్ష్మికి సన్మానం

**హైదరాబాద్ :** నగర కార్పొరేటర్లు, అధికారుల సమష్టి కృషితో ఐదేళ్లలో నగరాభివృద్ధికి అనేక కార్యక్రమాలు చేపట్టినట్లు జీహెచ్ఎంసీ మేయర్ గద్వాల్ విజయలక్ష్మి తెలిపారు. తన పదవి కాలంలో కమిషనర్, అధికారులు అందించిన సహకారాన్ని మరువలేనని చెప్పారు. జీహెచ్ఎంసీ ప్రధాన కార్యాలయంలో మేయర్ అధ్యక్షతన స్టాండింగ్ కమిటీ చివరి సమావేశం నిర్వహించారు. ఎజెండా అంశాల్లోని 9 ప్రతిపాదనలకు, 11 అదనపు అంశాలకు స్టాండింగ్ కమిటీ ఆమోదం తెలిపింది. ఇటీవల అహ్మదాబాద్, రాజ్‌కోట్ పురపాలక సంఘాల్లో మేయర్ ఆధ్వర్యంలో పర్యటించిన కార్పొరేటర్ల బృందం.. అక్కడ గుర్తించిన ఉత్తమ విధానాలతో కూడిన సమగ్ర అధ్యయన నివేదికను కమిషనర్ ఆర్వీ కర్ణన్‌కు అందజేసింది. స్టాండింగ్ కమిటీ ఆమోదించిన పనులు పూర్తి చేస్తామని కర్ణన్ తెలిపారు. కార్పొరేటర్లు లేవనెత్తిన ప్రజా సమస్యలను చాలా వరకు పరిష్కరించామని వెల్లడించారు. ఈ సందర్భంగా మేయర్ పదవీకాలం పూర్తి కావడంతో విజయలక్ష్మిని ఆమె ఛాంబర్‌లో సన్మానించారు.

## 11న మున్సిపల్ పరిధిలో సెలవు

**హైదరాబాద్ :** ఈ నెల11న జరగనున్న మున్సిపల్ ఎన్నికల పోలింగ్ నేపథ్యంలో ఎన్నికలు జరిగే కార్పొరేషన్, మున్సిపాలిటీల పరిధిలో పనిచేసే ప్రభుత్వ కార్యాలయాలు, స్థానిక సంస్థలకు ఈ నెల 11న స్థానిక సెలవు దినంగా ప్రకటిస్తూ ఎన్నికల సంఘం అధికారులు ఉత్తర్వులు జారీ చేశారు. మున్సిపల్ ఎన్నికల పోలింగ్ కోసం వినియోగిస్తున్న విద్యాసంస్థలు, ప్రభుత్వ భవనాలు, ఇతర పబ్లిక్ బిల్డింగ్స్ అన్నింటికీ 10, 11 న స్థానిక సెలవు దినంగా ప్రకటించారు. ఓట్ల లెక్కింపులో భాగంగా ఈ నెల 11 నుండి 13 వరకు సెలవులు ప్రకటిస్తూ జారీ చేశారు.

## సాగునీటి కోసం రోడ్డెక్కిన రైతులు

**ఖమ్మం :** జిల్లాలో సాగునీటి కోసం రైతన్నలు రోడ్డెక్కారు. కొణిజర్ల మండలం గుబ్బగుర్తి వద్ద రహదారిపై రాస్తారోకోకు దిగారు. సాగు నీరు లేకపోవడంతో పంటలు ఎండిపోతున్నాయని.. వెంటనే సాగునీటిని అందించి పంటలను కాపాడాలని డిమాండ్ చేశారు. నాగార్జున సాగర్ నుంచి అధికారులు నీళ్లు విడుదల చేయకపోవడంతో తమ మొక్కజొన్న పంటలు ఎండిపోతున్నాయని ఈ సందర్భంగా రైతన్నలు ఆందోళన వ్యక్తం చేశారు. దీనిపై స్థానిక నాయకులను కలిసినా పట్టించుకోవడం లేదన్నారు. దీనికి నిరసనగానే ఏన్కూరు ? పల్లిపాడు రహదారిపై రైతన్నలు ఆందోళనకు దిగారు. రైతుల ఆందోళనతో రహదారిపై భారీగా ట్రాఫిక్ జామ్ అయ్యింది. వాహనాలు ఎక్కడికక్కడ నిలిచిపోయాయి.

## అక్రిడిటేషన్ కోసం దరఖాస్తులు ఆహ్వానం

**సిద్దిపేట :** 2026-28 కి జర్నలిస్టుల అక్రిడిటేషన్ కార్డుల జారీ కోసం ఆన్ లైన్ దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు కలెక్టర్ హైమావతి తెలిపారు. అర్హత కలిగిన జర్నలిస్టులకు కొత్త అక్రిడిటేషన్ కార్డులు జారీ చేస్తామని, జిల్లాస్థాయి అక్రిడిటేషన్ కార్డుల కోసం మీడియా యాజమాన్యాలు తమ జర్నలిస్టుల పేర్ల జాబితాను డీపీఆర్వో ఆఫీస్ లో సమర్పించాలన్నారు. యాజమాన్యాల ద్వారా పంపిన పేర్లలో ఉన్న జర్నలిస్టులు సమాచార పౌరసంబంధాల శాఖ అధికారిక వెబ్ సైట్ ద్వారా ఈనెల 9 నుంచి ఆన్ లైన్ లో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.

## భారీ ఆన్‌లైన్ గేమింగ్ స్కామ్ గుట్టు రట్టు

### రూ. 5,000 కోట్ల దందాను పసిగట్టిన జిఎస్టీ ఇంటిలిజెన్స్

**హైదరాబాద్ :** హైదరాబాద్‌లో భారీ ఆన్‌లైన్ గేమింగ్ స్కామ్ గుట్టు రట్టు అయ్యింది. ఫినటెక్ ముసుగులో రూ. 5,000 కోట్ల దందాను డైరెక్టర్ జనరల్ ఆఫ్ జీఎస్టీ ఇంటెలిజెన్స్ పట్టుకుంది. ఆన్‌లైన్ గేమింగ్ పేరుతో డొల్ల కంపెనీలతో కోట్లాది రూపాయల మళ్లింపు చేస్తున్నట్లు డీజీజీఐ గుర్తించింది. 5 వేల కోట్ల రూపాయలు టాక్స్ ఎగ్గొట్టి దుబాయ్‌కి మళ్లించినట్లు తేలింది. టెక్నాలజీని వాడిన హైదరాబాద్ వాసులు బ్యాంకులకే టోకరా వేశారు. ఓటీపీ లేకుండానే 5 వేల కోట్లు నిధుల బదలాయింపు జరిపారు. దుబాయ్ కేంద్రంగా 'మాస్టర్ మైండ్' కొనసాగింది.. హైదరాబాద్‌లో తీగ లాగితే కదిలిన డొంక కదిలింది. నిబంధనలకు విరుద్ధంగా రియల్ మనీ గేమింగ్.. జీఎస్టీ ఎగ్గొట్టేందుకు ఎస్క్రో ఖాతాల వినియోగించినట్లు డీజీజీఐ తెలిపింది. ఓషియానిక్ వెబ్ సొల్యూషన్స్, వెబ్‌విన్ సొల్యూషన్స్ అనే నకిలీ కంపెనీల ద్వారా నిధుల మళ్లించారు. వెబ్‌సైట్ల ద్వారా అక్రమ దందా సాగింది. బ్యాంకింగ్ వ్యవహారాలను దుర్వినియోగం చేసి, ఆడిట్‌కు దొరక్కుండా జాగ్రత్తపడ్డారు కేటుగాళ్లు. 'విగోఫిన్' డైరెక్టర్లు ప్రభు కుమార్, రాజశేఖర్ రెడ్డిలపై అధికారుల నిఘా పెట్టారు. ప్రధాన నిందితుడు దుబాయ్ నుంచి ఈ నెట్‌వర్క్‌ను నడిపిస్తున్నట్లు గుర్తించారు.

## పార్కింగ్ స్థలాన్ని కాపాడిన హైడ్రా

### కబ్జాకు గురైన 1600 గజాలు స్వాధీనం

**హైదరాబాద్ :** హైదరాబాద్ శివార్లలోని నార్సింగి ప్రాంతంలో ప్రభుత్వ భూముల ఆక్రమణదారులపై హైడ్రా అధికారులు మరోసారి ఉక్కుపాదం మోపారు. ఒక ప్రజాప్రతినిధి అండతో కబ్జాకు గురైన అత్యంత విలువైన పార్క్ స్థలాన్ని అధికారులు విజయవంతంగా తిరిగి స్వాధీనం చేసుకున్నారు. ప్రజల సౌకర్యార్థం కేటాయించిన స్థలాలను అక్రమంగా ఆక్రమిస్తే ఊరుకునేది లేదని ఈ చర్య ద్వారా అధికారులు స్పష్టమైన హెచ్చరికలు పంపారు. నార్సింగిలోని అరుణోదయ హౌసింగ్ సొసైటీలో సుమారు 1,600 గజాల విస్తీర్ణం కలిగిన పార్క్ స్థలాన్ని ఒక ప్రజాప్రతినిధి అక్రమంగా తన ఆధీనంలోకి తీసుకున్నారు. ఆ స్థలం విలువ బహిరంగ మార్కెట్‌లో కోట్ల రూపాయలు ఉంటుందని అంచనా. ఆక్రమణదారులు ఆ స్థలం చుట్టూ భారీ ప్రహరీ గోడను నిర్మించి, దానిని తమ వ్యక్తిగత ఆస్తిగా మార్చుకునే ప్రయత్నం చేశారు. ఈ కబ్జాపై స్థానిక నివాసితులు ఫిర్యాదు చేయడంతో హైడ్రా అధికారులు తక్షణమే స్పందించారు. సంఘటనా స్థలానికి చేరుకున్న అధికారులు, అక్రమంగా నిర్మించిన ప్రహరీ గోడను జెసిబిలతో కూల్చివేసి ఆక్రమణలను తొలగించారు. అనంతరం ఆ 1,600 గజాల స్థలం చుట్టూ ఫెన్సింగ్ ఏర్పాటు చేసి, దానిని తిరిగి ప్రభుత్వ ఆధీనంలోకి తీసుకున్నారు. ఈ అక్రమాలకు పాల్పడిన కబ్జాదారులపై చట్టపరమైన చర్యలు తీసుకునేందుకు కూడా అధికారులు సిద్ధమవుతున్నారు. కోట్ల రూపాయల విలువైన పార్క్ స్థలం కబ్జాకు గురవుతున్నా, స్థానిక మున్సిపల్ అధికారులు నోరు మెదపకపోవడంపై అరుణోదయ హౌసింగ్ సొసైటీ సభ్యులు , స్థానికులు తీవ్ర విమర్శలు గుప్పించారు. అధికారుల అండదండలు లేనిదే ఇంత పెద్ద మొత్తంలో స్థలం కబ్జాకు గురికాదని వారు ఆరోపించారు. ఏది ఏమైనప్పటికీ, హైడ్రా జోక్యంతో తమ పార్క్ స్థలం తిరిగి తమకు దక్కడంపై స్థానికులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

# రెండేళ్ల అభివృద్ధిని చూసి ఓటేయండి

**పట్టణాల అభివృద్ధి కేవలం కాంగ్రెస్‌తోనే సాధ్యం**

**12 ఏళ్ల బిజెపి పాలన, పదేళ్ల బిఆర్ఎస్ పాలన చూడండి**

**రాష్ట్రంలో అనేక పథకాలతో అభివృద్ధి, సంక్షేమాన్ని చేపట్టాం**

**మోడీకి మున్సిపల్ ఎన్నికలకు సంబంధం ఏమిటో**

**తెలంగాణ రూపాయి ఇస్తే..42 పైసలే వాపస్ వస్తున్నాయి**

**ఉత్తరాది బీహార్, యూపిలతో పోలిస్తే దారుణమైన పరిస్థితి**

**దక్షిణాది రాష్ట్రాలపై కక్షగట్టిన ప్రధాని మోడీ**

**దక్షిణాది సొమ్మతో ఉత్తరాది రాష్ట్రాలకు సోకు**

**ఇద్దరు కేంద్రమంత్రులు కిషన్ రెడ్డి, బండి సంజయ్‌లు ఏం చేస్తున్నట్లు**

**మీడియా సమావేశంలో గణాంకాలతో వెల్లడించిన సిఎం రేవంత్ రెడ్డి**



**హైదరాబాద్,ఫిబ్రవరి9 :** మున్సిపల్ ఎన్నికల్లో అధికార కాంగ్రెస్‌కు ఓటేయాలని, దీంతో మున్సిపాలిటీల్లో అభివృద్ధికి ప్రభుత్వానికి అవకాశం ఉంటుందని సిఎం రేవంత్ రెడ్డి పిలుపునిచ్చారు. పదేళ్ల బిఆర్ఎస్ పాలన, 12 ఏళ్ల మోడీ పాలన, రెండేళ్ల కాంగ్రెస్ పాలనను బేరీజు వేసుకుని అభివృద్ధికి పట్టం కట్టాలన్నారు. మున్సిపల్ ఎన్నికల ప్రచారం ముగిసిన వేళ సిఎం రేవంత్ రెడ్డి సోమవారం సాయంత్రం మీడియాతో మాట్లాడారు. మున్సిపల్ ఎన్నికలకు మోడీకి సంబంధం ఏమిటని ప్రశ్నించారు. మోడీ ముఖం చూసి ఓటేయమని బిజెపి అడగడాన్ని ఎద్దేవా చేశారు. బిజెపి అధ్యక్షుడు ప్రచారంలో పాల్గొన్నా రాస్ట్రానికి ఒక్క పైసా ఉపయోగం లేదన్నారు. ఇద్దరు కేంద్రమంత్రులు ఉన్నా రాష్ట్రానికి ఒరిగిందేమీ లేదన్నారు. తెలంగాణ రాష్ట్రం దేశ ఆర్థిక వ్యవస్థకు వెన్నెముకలా నిలుస్తూ భారీగా పన్నులు చెల్లిస్తున్నప్పటికీ, కేంద్ర ప్రభుత్వం నుంచి రాష్ట్రానికి దక్కాల్సిన వాటాలో తీవ్ర అన్యాయం జరుగుతోందని సీఎం రేవంత్ రెడ్డి ఆరోపించారు. దక్షిణాది రాష్ట్రాలను చిన్నచూపు చూస్తూ ఉత్తరాది రాష్ట్రాలకు కేంద్రం పెద్దపీట వేస్తోందని ఆయన మండిపడ్డారు. ముఖ్యంగా పన్నుల పునఃపంపిణీలో కేంద్రం అనుసరిస్తున్న తీరును ఆయన గణాంకాలతో సహా ఎండగట్టారు. తెలంగాణ నుంచి కేంద్రానికి వెళున్న ప్రతి రూపాయికి ప్రతిఫలంగా రాష్ట్రానికి కేవలం 42 పైసలు మాత్రమే తిరిగి వస్తున్నాయని, ఇది రాష్ట్ర ప్రయోజనాలపై గొడ్డలి పెట్టు అని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. కేంద్ర పన్నుల వాటా పంపిణీలో ఉత్తరాది రాష్ట్రాలకు అందుతున్న నిధులపై సీఎం రేవంత్ రెడ్డి విరుచుకుపడ్డారు. తెలంగాణ వంటి అభివృద్ధి చెందుతున్న రాష్ట్రానికి నుంచి నిధులను సేకరించి, ఇతర రాష్ట్రాలకు కట్టబెడుతున్నారని ఆయన విమర్శించారు. ఉత్తరప్రదేశ్ రూపాయి పన్ను చెల్లిస్తే కేంద్రం ఆ రాష్ట్రానికి 2 రూపాయలు తిరిగి ఇస్తోందని, ఇక బీహార్ విషయానికొస్తే రూపాయికి బదులుగా ఏకంగా 6 రూపాయలు నిధులుగా వెళ్తున్నాయని ఆయన వివరించారు. ఈ స్థాయి వివక్షపై తెలంగాణ నుంచి గెలిచిన బీజేపీ ఎంపీలు కిషన్ రెడ్డి, బండి సంజయ్ ఎప్పుడైనా పార్లమెంట్‌లో నోరు మెదిపారా అని ఆయన నిలదీశారు. రాష్ట్రం నుంచి 8 మంది ఎంపీలను గెలిపించినందుకు తెలంగాణకు మీరు చేసిన మేలేమిటని ఆయన ప్రశ్నించారు. రాష్ట్రంలో బీజేపీ, బీఆర్ఎస్ పార్టీలు పైకి విమర్శలు చేసుకుంటున్నప్పటికీ, లోపల మాత్రం ఆ రెండు పార్టీలు ఒక్కటేనని రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. గతంలో కేంద్రం ప్రవేశపెట్టిన వివాదాస్పద రైతు వ్యతిరేక చట్టాలకు బీఆర్ఎస్ బేషరతుగా మద్దతు తెలిపిందని ఆయన గుర్తు చేశారు. అంతేకాకుండా, నోట్ల రద్దు సమయంలో కేసీఆర్ అసెంబ్లీని ప్రత్యేకంగా ఏర్పాటు

చేసి మరీ ప్రధాని మోదీని అభినందించిన విషయాన్ని ఆయన ప్రస్తావించారు. మోదీ ప్రేమలో అమరత్వం పొందుతానని గతంలో కేసీఆర్ చెప్పలేదా అని ఆయన ఎద్దేవా చేశారు. పిల్లి కళ్లు మూసుకొని పాలు తాగినట్లుగా వీరిద్దరి మధ్య ఉన్న అనుబంధం బయటపడదని అనుకుంటున్నారని, కానీ బీఆర్ఎస్ , బీజేపీ మధ్య పక్కాగా 'క్విడ్ ప్రో కో' ఒప్పందం నడుస్తోందని ఆయన ఆరోపించారు. గత ప్రభుత్వ హయాంలో జరిగిన అవినీతి అక్రమాలపై కేంద్ర దర్యాప్తు సంస్థలు ఎందుకు మౌనంగా ఉన్నాయని ముఖ్యమంత్రి ప్రశ్నించారు. అత్యంత ఖరీదైన ఫార్ములా-ఈ కారు రేస్ అక్రమాలకు సంబంధించిన ఫైల్స్ ఈడీ వద్ద ఉన్నా చర్యలు ఎందుకు తీసుకోవడం లేదని నిలదీశారు. అలాగే, కాళేశ్వరం ప్రాజెక్టులో జరిగిన భారీ అవినీతిపై సీబీఐకి ఫిర్యాదు చేసినా కేంద్రం ఉదాసీనంగా వ్యవహరించడం వెనుక ఉన్న మర్మమేమిటని అడిగారు. బీఆర్ఎస్ నాయకులను కాపాడేందుకే బీజేపీ ఈ కేసులను అటకెక్కించిందని రేవంత్ రెడ్డి ఘాటుగా విమర్శించారు. తెలంగాణ ప్రజల హక్కుల కోసం తన ప్రభుత్వం పోరాటం కొనసాగిస్తుందని, కేంద్రం నుంచి రావాల్సిన ప్రతి పైసాను సాధించుకుంటామని ఆయన ధీమా వ్యక్తం చేశారు. తెలంగాణ మున్సిపల్ ఎన్నికల్లో త్రిముఖ పోరు నెలకొందని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. భవిష్యత్తును ఆలోచించుకొని ఓటు వేయాలని ప్రజలను కోరారు. 12 ఏళ్లుగా కేంద్రంలో ఉన్న భాజపా.. తెలంగాణకు ఏమైనా ప్రాజెక్టులు మంజూరు చేసిందా? అని ప్రశ్నించారు.పాలమూరు-రంగారెడ్డిని జాతీయ ప్రాజెక్టుగా ప్రకటిస్తామని ప్రధాని మోదీనే స్వయంగా హామీ ఇచ్చారు. వాటి గురించి చెప్పట్లేదు.. కానీ, మోదీని చూసి ఓటేయాలని భాజపా నేతలు అడుగుతున్నారు. వరదల్లో నీటమునిగిన వస్తువులన్నీ కేంద్రం నుంచి నిధులు తెచ్చి తిరిగిస్తామని గత జీహెచ్ఎంసీ ఎన్నికల్లో బండి సంజయ్ హామీ ఇచ్చారు. ఆ హామీని నమ్మి ఆ పార్టీకి చెందిన 50 మందిని కార్పొరేటర్లుగా గెలిపించారు. ఎన్నికలయ్యాక అడిగితే.. వస్తువులకు బీమా ఉంటుందని బండి సంజయ్ మాటమార్చారు. తెలంగాణకు రూ.లక్షల కోట్లు ఇచ్చామని భాజపా నేతలు చెబుతున్నారు. దీనిపై సీఎస్‌ను వివరణ అడిగితే.. మనం రూపాయి చెల్లిస్తే.. కేంద్రం 42 పైసలు ఇస్తోందని చెప్పారు. కేంద్రానికి వచ్చే పన్నుల్లో దక్షాణాది రాష్ట్రాలే 40 శాతానికి పైగా చెల్లిస్తున్నాయి. తెలంగాణకు వచ్చిన ఐటీఐఆర్ ప్రాజెక్టును రద్దు చేశారు. హైదరాబాద్‌కు వచ్చిన సెమీకండక్టర్ ప్రాజెక్టును మోదీ ఒత్తిడి చేసి.. ఏపీకి తరలించారు. ఇప్పుడు మోదీని చూసి ఓటేయాలని భాజపా నేతలు అడుగుతున్నారు. అసలు మున్సిపల్ ఎన్నికలకు మోదీకి ఏం సంబంధం? భాజపా నేతలకు దేవుడు అసదుద్దీన్ ఒవైసీ. ఆయన పేరు లేకుండా ఆ నేతల ప్రచారం ఉండదు. మత రాజకీయాల ద్వారా భాజపా రాజకీయ మనుగడ సాగిస్తోందని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. ఇకపోతే తెలంగాణ కోరిన మూసీ రివర్ ఫ్రంట్, ట్రిపుల్ ఆర్, మెట్రో విస్తరణ వంటి పథకాలపై ఎలాంటి కదలిక లేదన్నారు. అయితే తెలంగాణ అభివృద్ధికి తాము రెండేళ్లలో అనేక పనులు చేపట్టామని అన్నారు.

# ప్రచార హోరుకు ఫుల్ స్టాప్

మొదటి పేజీ తరువాయి

పర్యటనలు, రోడ్ షోలు, ఇంటింటి ప్రచారంతో ఇన్నాళ్లూ మార్మోగిన వీధులన్నీ ఇప్పుడు నిశ్శబ్దంగా మారాయి. ఫిబ్రవరి 11న జరగనున్న పోలింగ్‌లో ఓటర్లు ఎవరికి పట్టం కడతారనేది ఇప్పుడు ఆసక్తికరంగా మారింది. ఈ ఎన్నికల్లో ఓటర్ల బలం గణనీయంగా ఉంది. మొత్తం 123 పట్టణ స్థానిక సంస్థల పరిధిలో 2,996 వార్డులు, డివిజన్లకు ఎన్నికలు జరుగుతున్నాయి. ఈ ఎన్నికల్లో తమ ఓటు హక్కును వినియోగించుకోవడానికి మొత్తం 52,43,023 మంది ఓటర్లు సిద్ధంగా ఉన్నారు. ఇందులో పురుష ఓటర్ల సంఖ్య 25,62,639 కాగా, 26,80,014 మంది మహిళా ఓటర్లు ఉన్నారు. పురుషుల కంటే మహిళా ఓటర్ల సంఖ్య ఎక్కువగా ఉండటం ఈ ఎన్నికల్లో కీలక పరిణామంగా కనిపిస్తోంది. వీరితో పాటు మరో 640 మంది ఇతర ఓటర్లు కూడా తమ ఓటు హక్కును వినియోగించుకోనున్నారు. ఎన్నికలను నిష్పక్షపాతంగా నిర్వహించేందుకు రాష్ట్ర ఎన్నికల సంఘం పటిష్టమైన ఏర్పాట్లు చేసింది. రాష్ట్రవ్యాప్తంగా మొత్తం 8,195 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేశారు. బ్యాలెట్ పద్ధతిలో జరిగే ఈ ఎన్నికల కోసం 16,031 బ్యాలెట్ బాక్స్‌లను సిద్ధం చేశారు. పోలింగ్ పక్రియను పర్యవేక్షించేందుకు 1,379 మంది రిటర్నింగ్ ఆఫీసర్లు (ఖీక్ష), 1,547 మంది సహాయ రిటర్నింగ్ ఆఫీసర్లను నియమించారు. క్షేత్రస్థాయిలో 9,560 మంది ప్రిసైడింగ్ ఆఫీసర్లు (ఖక్ష), 31,428 మంది ఇతర సిబ్బంది విధుల్లో పాల్గొంటున్నారు. ఎన్నికల అనంతరం బ్యాలెట్ బాక్స్‌లను భద్రపరచడానికి 137 స్టాం÷-రగ్ రూమ్‌లు, ఫలితాల లెక్కింపు కోసం 136 కౌంటింగ్ కేంద్రాలను సిద్ధం చేశారు.ఎన్నికల సమయంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ప్రభుత్వం భారీ భద్రతను ఏర్పాటు చేసింది. సుమారు 25,000 మంది పోలీసు సిబ్బందితో రాష్ట్రవ్యాప్తంగా నిఘా పెంచారు. ముఖ్యంగా సమస్యాత్మక ప్రాంతాలుగా గుర్తించిన పోలింగ్ కేంద్రాల వద్ద అదనపు




బలగాలను మోహరించారు. ఎన్నికల పక్రియలో పూర్తి పారదర్శకతను పాటించేందుకు ప్రతి పోలింగ్ కేంద్రం వద్ద వెబ్ కాస్టింగ్ సదుపాయాన్ని కల్పించారు. దీని ద్వారా ఎన్నికల సంఘం అధికారులు నేరుగా పోలింగ్ సరళిని పర్యవేక్షించవచ్చు. మొత్తం 12,993 మంది అభ్యర్థులు తమ అదృష్టాన్ని పరీక్షించుకుంటున్న ఈ ఎన్నికల్లో గెలుపు ఎవరిని వరిస్తుందో చూడాలి. ఫిబ్రవరి 11న పోలింగ్ ముగిసిన తర్వాత, ఫిబ్రవరి 13న ఓట్ల లెక్కింపు చేపట్టి ఫలితాలను ప్రకటిస్తారు. ఆ తర్వాత ఫిబ్రవరి 14న మున్సిపల్ కార్పొరేషన్ మేయర్, డిప్యూటీ మేయర్లతో పాటు మున్సిపల్ చైర్మన్ , డిప్యూటీ చైర్మన్ల ఎన్నిక పక్రియ జరుగుతుంది. చివరగా ఫిబ్రవరి 16న కొత్తగా ఎన్నికైన వార్డు సభ్యుల ప్రమాణ స్వీకారం, ప్రత్యేక సమావేశంతో ఈ ఎన్నికల పక్రియ పూర్తి కానుంది.

## మున్సిపల్ ఎన్నికల వేళ

### రెండ్రోజులు పాటు మద్యం దుకాణాలు బంద్

**హైదరాబాద్,ఫిబ్రవరి9 :** మద్యం ప్రియులకు మున్సిపల్ ఎన్నికలు షాక్ ఇచ్చాయి. రాష్ట్ర వ్యాప్తంగా ఎక్సైజ్ శాఖ కీలక ప్రకటన చేసింది. రెండు రోజుల వైన్స్ బంద్ కానున్నాయి. మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో ఈ నిర్ణయం తీసుకున్నారు. మున్సిపల్ ఎన్నికల పోలింగ్‌కు సమయం ఆసన్నమవుతోంది. ఫిబ్రవరి 11న పోలింగ్ జరగనుంది. 13 ఫలితాలు విడుదల కానున్నాయి. ఈ ఆయా మున్సిపాలిటీల పరిధిలోని మద్యం దుకాణాలు బంద్ కానున్నాయి. ఈనెల 9వ తేదీ నుంచి సాయంత్రం 5 గంటల నుంచి 11 వ తేదీ సాయంత్రం 5 గంటల వరకు మద్యం దుకాణాలను మూసివేయాలని ఎన్నికల, ఆబ్కారీ శాఖ అధికారులు ఆదేశాలు జారీ చేశారు. అదే విధంగా 13వ తేదీ వరకు ఫలితాల నేపథ్యంలో వైన్స్, బార్లు మూసివేయనున్నారు. మరోవైపు.. సోమవారంతో మున్సిపల్ ఎన్నికల ప్రచారానికి తెరపడింది. సాయంత్రానికి మైకులు మూగబోయాయి. గతానికి భిన్నంగా ఈసారి జరుగుతున్న మున్సిపల్ ఎన్నికలు అధికార, ప్రతిపక్షాల మధ్య యుద్ధ వాతావరణాన్ని తలపించాయి. వ్యూహాలు, ప్రతి వ్యూహాలతో రంగంలోకి దిగిన కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీల నేతలు ఒకరిపై మరొకరు పై చేయి సాధించాలన్న పట్టులతో ప్రజాక్షేత్రంలో అడుగు పెట్టాయి. కాంగ్రెస్, బీఆర్ఎస్, బీజేపీ నేతలతో పాటు ఆయా పార్టీల నుంచి రెబల్స్ గా పోటీ చేస్తున్న అభ్యర్థులు, ఇండిపెండెంట్ అభ్యర్థులు ప్రచారంలో మునిగి తేలారు. ర్యాలీలు, డప్పు చప్పుళ్లు, డీజే పాటల మోతలతో ప్రచారాన్ని హోరెత్తించారు. చివరి రోజు సుడిగాలి పర్యటనలకు నేతలు సిద్ధం అయ్యారు.



# మధిరను రోల్ మోడల్‌గా తీర్చిదిద్దుతా

## రాజకీయాలు కాదు..అభివృద్ధి ముఖ్యం

## ఎన్నికల ప్రచార సభలో డిప్యూటీ సిఎం భట్టి

**ఖమ్మం :** మధిర పట్టణ రూపురేఖలను పూర్తిగా మార్చే బాధ్యత తనదేనని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క స్పష్టం చేశారు. మధిరలో అండర్ డ్రైనేజీ వ్యవస్థను ఏర్పాటు చేస్తామని, హైదరాబాద్ తరహాలో మోడరన్ మహాప్రస్థానం శ్మశానవాటిక నిర్మాణానికి ప్రణాళికలు రూపొందిస్తున్నా మని తెలిపారు. మధిరకు కావాల్సింది రాజకీయాలు కాదని, కేవలం అభివృద్ధి మాత్రమేనని భట్టి విక్రమార్క ఉద్ఘాటించారు. ఖమ్మం జిల్లాలోని మధిర మున్సిపాలిటీలో జరుగుతున్న మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో భాగంగా భట్టి విక్రమార్క భారీ రోడ్ షోలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మధిర పట్టణ అభివృద్ధిపై కీలక వ్యాఖ్యలు చేశారు. గత 10 సంవత్సరాలుగా మధిర మున్సిపాలిటీలో ఆశించిన స్థాయిలో అభివృద్ధి జరగలేదన్నారు. ప్రజల ఆశీస్సులు, సహకారంతో మధిర మున్సిపాలిటీలోని అన్ని వార్డులను కైవసం చేసుకుంటామని ఆయన ధీమా వ్యక్తం చేశారు. అభ్యర్థుల గెలుపు రాజకీయాల కోసం కాదని.. అభివృద్ధి కోసమే అని చెప్పారు. అన్ని వర్గాల అభివృద్ధి కోసం కాంగ్రెస్–టీడీపీ అభ్యర్థులను గెలిపించాలని కోరారు. డబ్బు ప్రధానం కాదని.. అభివృద్ధే ప్రధానమని, వ్యక్తులకన్నా వ్యవస్థలే ముఖ్యమని డిప్యూటీ సీఎం వివరించారు. మధిర మున్సిపాలిటీని రాష్ట్రానికి మోడల్ మున్సిపాలిటీగా తీర్చిదిద్దుతామని ఆయన హామీ ఇచ్చారు. ఏ అవసరం ఉన్నా ప్రజలందరికీ అండగా నిలుస్తానని చెప్పారు. విజ్ఞులైన ప్రతి ఒక్కరూ మధిర అభివృద్ధిపై తమ ఆలోచనలు పంచుకోవాలని కోరారు. మహిళలను వడ్డీలేని రుణాలతో స్వయం ఉపాధి వ్యాపారస్తులుగా తీర్చిదిద్దుతామని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క పేర్కొన్నారు.

# పదేళ్లలో చేయని అభివృద్ధి ఇప్పుడెలా చేస్తారు

## మున్సిపల్ ఎన్నికల్లో ప్రజా మద్దతు మాకే

## మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి ధీమా



**ఖమ్మం :** రాష్ట్రంలో పదేండ్లు అధికారంలో ఉండి ఏమీ చేయలేనోళ్లు.. ఇప్పుడెట్ల అభివృద్ధి చేస్తారని మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి ప్రశ్నించారు. బీఆర్ఎస్ పదేండ్ల పాలనలో ఒక్క రేషన్ కార్డు కూడా ఇవ్వలేదు, అధికారంలో ఉన్నప్పుడు దొర పోకడ తప్ప పేదోల కష్టాలు తెలుసుకోలేదని మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి విమర్శించారు. రెండేళ్లలో ప్రజాప్రభుత్వం అనేక సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టిందని అన్నారు. పంచాయితీల్లో మద్దుత తెలిపనట్లే మున్సిపల్ ఎన్నికల్లోనూ ప్రాజమద్దతు తమకు ఉందన్నారు. చివరి రోజు ఆయన సుగిగాలి పర్యటనలతో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ గతంలో కేసీఆర్ వరి వేస్తే ఉరేనని చెప్పారని.. కానీ కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక సన్నబియ్యం పండించే రైతులకు మద్దతు ధరతో పాటు బోనస్ డబ్బులు కూడా చెల్లిస్తున్నామన్నారు. 'ప్రస్తుతం ఉన్నది దొరల పాలన కాదు.. బడుగు, బలహీన వర్గాలు, మైనార్టీల సంక్షేమ ప్రభుత్వం' అన్నారు. బీజేపీ అధికారంలో ఉన్న ఏ రాష్ట్రంలోనూ సన్నబియ్యం పంపిణీ చేయడం లేదన్నారు. బీఆర్ఎస్ హయాంలో ఒక్క డబుల్ బెడ్‌రూం ఇల్లు కూడా ఇవ్వకుండా కమీషన్ల కోసం రూ. లక్ష కోట్లతో కాళేశ్వరం కట్టారని విమర్శించారు. మొదట విడతగా రాష్ట్రంలో 4.5 లక్షల ఇందిరమ్మ ఇండ్లు నిర్మిస్తున్నామని, ఏప్రిల్‌లో రెండో విడతతో పాటు మరో మూడు విడతల్లో ఇండ్లు మంజూరు చేస్తామని స్పష్టం చేశారు. గత సర్కార్ మూతపడ్డ కోళ్లఫామ్స్, రైస్‌మిల్లుల్లో హాస్టళ్లు ఏర్పాటు చేస్తే.. తమ ప్రభుత్వం మాత్రం రూ. 200 కోట్లతో యంగ్ ఇండియా రెసిడెన్షియల్ స్కూళ్లను నిర్మిస్తోందన్నారు.

# రాష్ట్రంలో పెరిగిన అత్యాచారాలు,హత్యలు

## మున్సిపల్ ఎన్నికల తరవాత పన్నుపోటు

## సిఎం రేవంత్‌పై ఎంపి డికె ఆరుణ ఆరోపణలు

**మహబూబ్‌నగర్ :** రాష్ట్రంలో మహిళలపై అత్యాచారాలు, హత్యలు, దారుణాలు పెరిగిపోయాయని బీజేపీ మహబూబ్‌నగర్ ఎంపీ డీకే అరుణ ధ్వజమెత్తారు. మున్సిపల్ ఎన్నికల తర్వాత ట్యాక్స్‌లు పెంచేందుకు రేవంత్ రెడ్డి సర్కార్ సిద్ధమవుతోందని ఆరోపించారు. ఈ మేరకు సీఎం రేవంత్‌రెడ్డిపై ఎంపీ డీకే అరుణ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. రాష్ట్ర ఖజానాలో చిల్లిగవ్వ లేదని చూపిన కాంగ్రెస్ ప్రభుత్వం.. ప్రజలను మరోసారి మోసం చేసేందుకు సిద్ధమవుతోందని విమర్శించారు.మహబూబ్‌నగర్ పార్లమెంట్ నియోజకవర్గంతో పాటు ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నానని అరుణ తెలిపారు. అన్ని మున్సిపాలిటీల్లో బీజేపీ అభ్యర్థుల గెలుపే లక్ష్యంగా పార్టీ హైకమాండ్ ఆదేశాల మేరకు ప్రచారం నిర్వహించానని చెప్పుకొచ్చారు. మహబూబ్‌నగర్ కార్పొరేషన్, భూత్‌పూర్, జడ్చర్ల మున్సిపాలిటీల అభివృద్ధి కోసం కేంద్ర ప్రభుత్వ నిధులు అవసరముందని ఎంపీ అన్నారు.మహబూబ్‌నగర్ చుట్టుపక్కల గ్రామాలు విలీన గ్రామాలుగా కలిశాయని ఎంపీ అరుణ వివరించారు. కార్పొరేషన్ అభివృద్ధి కోసం మాస్టర్ ఎ÷–లాన్ కూడా అవసరం ఉందని చెప్పుకొచ్చారు. పట్టణాల్లో స్లమ్ ఏరియాలపై ప్రత్యేక దృష్టి సారించి అభివృద్ధి చేస్తామని పేర్కొన్నారు. మున్సిపల్ ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థులను గెలిపించాలని పిలుపునిచ్చారు. బీజేపీ అభ్యర్థులు ఎన్నికల్లో గెలవగానే సీనియర్ సిటిజన్స్ కోసం ప్రత్యేక ప్రణాళిక సిద్ధం చేస్తామని తెలిపారు. అవినీతి రహిత, పారదర్శకమైన పాలన అందించడమే బీజేపీ లక్ష్యమని ఉద్ఘాటించారు. ప్రతి వార్డులో డ్రైనేజీ, తాగునీరు, విద్యుత్ తదితర అంశాలపై దృష్టి సారించి.. కేంద్ర ప్రభుత్వ నిధులతో అభివృద్ధి చేస్తామని స్పష్టం చేశారు. బీజేపీ మేనిఫెస్టోను ప్రజలకు అనుకూలంగా తయారుచేసి, అభివృద్ధి దిశగా అడుగులు వేస్తున్నామని డీకే అరుణ పేర్కొన్నారు.

# రెండేళ్ల తరవాత మళ్లీ అధికారం మాదే

## పాలన చేతకాక...హామీలను అటకెక్కించారు

## హామీల అమలుకు నిలదీస్తూనే ఉంటాం

## భూపాలపల్లి ప్రచారంలో బిఆర్ఎస్ నేత కెటిఆర్



**జయశంకర్ భూపాలపల్లి :** రేవంత్ రెడ్డికి పాలన చేతకావడం లేదని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ విమర్శించారు.రెండేళ్ల తర్వాత ఎగిరేది గులాబీ జెండానే అని ధీమా వ్యక్తం చేశారు. కేసీఆర్‌ను తిట్టినోళ్లు ఎక్కడ దాక్కున్నా వదిలిపెట్టమని హెచ్చరించారు. మా కార్యకర్తల జోలికొస్తే ఊరుకోమని స్పష్టం చేశారు. ఎన్నికల ప్రచారానికి చివరి రోజు భూపాలపల్లిలో కేటీఆర్ మున్సిపల్ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా కార్నర్ మీటింగ్‌లో కేటీఆర్ మాట్లాడుతూ.. హామీలు అమలు చేయాలని బరాబర్ అడుగుతామని అన్నారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను అమలు చేసే వరకూ వెంటపడుతూనే ఉంటామని తెలిపారు. అబద్ధపు హామీలు ఇచ్చి కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ విమర్శించారు. ఎన్నికల్లో గెలిస్తే కల్యాణలక్ష్మి డబ్బులతో పాటు తులం బంగారం ఇస్తానని అబద్ధాలు చెప్పిందని అన్నారు. కానీ ఇప్పుడు మొఖం బాగోలేక అద్దం పగులగొట్టినట్లుగా రేవంత్ రెడ్డి తీరు ఉందని వ్యాఖ్యానించారు. కేసీఆర్ ఉన్నప్పుడు డిసెంబర్‌లోనే రైతుబంధు పడేదని గుర్తుచేశారు. ఇప్పుడు ఫిబ్రవరి వచ్చినా రైతుబంధు ఎందుకు రావడం లేదని ప్రశ్నించారు. భూపాలపల్లి జిల్లాను రద్దు చేయనని రేవంత్ రెడ్డి అంటున్నాడని కేటీఆర్ తెలిపారు. నువ్వు పెట్టినవా తీసేయడానికి.. రెండేళ్లలో ఈ పొట్టోడు ఏం పీకిండని ప్రశ్నించారు. జిల్లాను రద్దు చేస్తే నీ వీపు చింతపండు చేస్తారని హెచ్చరించారు. భూపాలపల్లి జిల్లాను తెచ్చింది అభివృద్ధి చేసింది కేసీఆర్ అని తెలిపారు. సింగరేణి కాంట్రాక్టులను రేవంత్ రెడ్డి తన బామ్మర్దికి కట్టబెట్టిండని పేర్కొన్నారు. బొగ్గు కుంభకోణం బయటపెట్టామని ఫేక్ నోటీసులు ఇచ్చారని తెలిపారు. ఓటుకు నోటు కేసులో ఆధారాలు ఉండకూడదని ఫోరెన్సిక్ ల్యాబ్‌లో నిప్పు పెట్టి తగులబెట్టారని మండిపడ్డారు. తెలంగాణను ఆగం చేసిందే కాంగ్రెస్ పార్టీ అని విమర్శించారు. కాంగ్రెస్‌కు ఎందుకు ఓటేయాలని గల్లా పట్టుకుని అడగండని ఓటర్లకు పిలుపునిచ్చారు. తులం బంగారం ఎప్పుడిస్తావని అడగాలన్నారు. రేవంత్ రెడ్డికి ఓటుతోనే కర్రుకాల్చి వాత పెట్టాలన్నారు. బూతుల ముఖ్యమంత్రికి పోలింగ్ బూత్‌లోనే బుద్ధి చెప్పాలన్నారు. కారు గుర్తుకు ఓటు వేసి అన్ని వార్డుల్లో బీఆర్ఎస్‌ను గెలిపించాలని కోరారు. ఇదిలావుంటే అసలు కాంగ్రెస్ వాళ్లు మసకబడితే నకిలీ తెలుగుదేశపోడు ముఖ్యమంత్రి అయ్యిండని రేవంత్ రెడ్డిపై మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణా రెడ్డి ఎద్దేవా చేశారు. మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో భాగంగా సోమవారం జయశంకర్ భూపాలపల్లిలో కేటీఆర్‌తో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీలో అసలైన కార్యకర్తలు, నాయకులకు విలువ లేదన్నారు. రేవంత్ రెడ్డి కాంగ్రెస్ వాళ్ల మీద పెత్తనం చేసుకో అంతే కానీ కేసీఆర్‌ను ఒక్క మాటంటే బిడ్డా ఖబడ్దార్ అంటూ హెచ్చరించారు. మున్సిపల్ ఎన్నికల్లో బీఆర్ఎస్ విజయం సాధించడం ఖాయమన్నారు.

# ఓటకు నోటు సాక్ష్యాలు దగ్ధం

## ఫోరెన్సిక్ అగ్నిప్రమాదం ఓ కుట్ర

## ప్రచారంలో సిఎం రేవంత్‌పై కెటిఆర్ ఆరోపణలు

**జయశంకర్ భూపాలపల్లి :** నాంపల్లి ఫోరెన్సిక్ ల్యాబ్‌లో జరిగిన అగ్నిప్రమాదం లో ఓటుకు నోటు కేసు సాక్ష్యాలను కాల్చేశారని మాజీ మంత్రి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు ఆరోపించారు. ఈ మేరకు సీఎం రేవంత్‌రెడ్డిపై ఆగ్రహం వ్యక్తం చేశారు. సోమవారం జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో కేటీఆర్ మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన ప్రసంగించారు. అనుచిత వ్యాఖ్యలు చేసే సీఎం రేవంత్‌రెడ్డికి పోలింగ్ కేంద్రంలోనే బుద్ధి చెప్పాలని అన్నారు. 420 హామీలు ఇచ్చి తెలంగాణ ప్రజలను మోసం చేశారని ధ్వజమెత్తారు. భూపాలపల్లి సింగరేణిని ఆగం చేసేందుకు చూస్తున్నారని ఆరోపణలు చేశారు. తులం బంగారం, రూ. 4వేల పెన్షన్ వచ్చినోళ్లు కాంగ్రెస్‌కు ఓటేయాలని అన్నారు. కేసీఆర్ పథకాలు తీసుకుంటున్న వాళ్లు బీఆర్ఎస్‌కు ఓటు వేయాలని పిలుపునిచ్చారు. ఇవ్వాళ, రేపు మద్యం, డబ్బులు పంచి ఓట్లు వేయించుకోవాలని చూస్తారని ఎద్దేవా చేశారు. మరోసారి మోసపోయి భస్మాసుర చేయి లాంటి కాంగ్రెస్‌కు ఓటు వేయొద్దని సూచించారు. బీజేపీ ప్రభుత్వం తెలంగాణ అభివృద్ధిని పట్టించుకోలేదని ఆగ్రహించారు. 12ఏళ్లలో తెలంగాణకు బీజేపీ నయాపైసా పనిచేయలేదన్ని ÷ర్ అయ్యారు. జయశంకర్ భూపాలపల్లిలో మున్సిపల్ ఎన్నికల ప్రచారానికి కేటీఆర్ వచ్చారు. ఆయన పర్యటనలో ఉద్రిక్తత చోటు చేసుకుంది. కేటీఆర్ కార్నర్ మీటింగ్ సందర్భంగా సామాజిక కార్యకర్త, దివంగత రాజలింగ మూర్తి ఫ్లెక్సీ తొలగించారు. కేటీఆర్ కార్నర్ మీటింగ్ నేపథ్యంలో రాజలింగమూర్తి ఫ్లెక్సీ తొలగింపుపై బంధువులు ఆగ్రహం వ్యక్తం చేశారు. తమ తండ్రి ఫ్లెక్సీని కావాలనే బీఆర్ఎస్ నేతలు తొలగించారంటూ రాజలింగమూర్తి కుమార్తె ఆరోపించారు.

# రెండేళ్ల పాలనలో కాంగ్రెస్ చేసింది శూన్యం

## 420 హామీలు ఇచ్చి ఒక్క హామీనీ అమలు చేయలేదు

## మెదక్ పర్యటన అంటూనే వణుకుతున్న రేవంత్

## దుబ్బాక ప్రచారంలో సిద్దిపేట ఎమ్మెల్యే హరీష్ రావు



**సిద్దిపేట :** రెండేళ్ల కాంగ్రెస్ పాలనలో అభివృద్ధి శూన్యమని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే విమర్శించారు. 420 హామీలు ఇచ్చి ఒక్క హామీని అమలు చేయకుండా మోసం చేశారని మండిపడ్డారు. మెదక్ రావాలంటే రేవంత్ రెడ్డికి భయం పట్టుకుందని హరీశ్‌రావు అన్నారు. అన్ని జిల్లాలు తిరుగుతున్న రేవంత్ రెడ్డి ఉమ్మడి మెదక్‌కు వచ్చేందుకు ముఖం లేదని విమర్శించారు.ఇక్కడ హరీశ్‌రావు ఉన్నాడని భయపడుతున్నాడని తెలిపారు. మహిళలకు ఫ్రీ బస్సు ఇచ్చారు.. కానీ రేవంత్ పాలన అంత తుస్సే అని అన్నారు. మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో భాగంగా సిద్దిపేట జిల్లా దుబ్బాక మున్సిపాలిటీలో హరీశ్‌రావు పర్యటించారు. చెల్లాపూర్ వార్డులో ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డితో కలిసి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా హరీశ్‌రావు మాట్లాడుతూ.. మున్సిపల్ ఎన్నికల్లో కారు గుర్తుకు ఓటేసి గెలిపించాలని పిలుపునిచ్చారు. తెలంగాణను తెచ్చిన కేసీఆర్‌ను రేవంత్ తిడుతున్నాడని హరీశ్‌రావు మండిపడ్డారు. తెలంగాణ రాష్ట్రం తెచ్చి అభివృద్ధి పథకాలు అమలు చేయడం కేసీఆర్ తప్పా అని ఆయన ప్రశ్నించారు. కేసీఆర్‌ను తిడితే ఓట్లు రావని.. పథకాలు అమలు చేస్తే వస్తాయని హితవుపలికారు. బూతులు మాట్లాడే రేవంత్‌కు పోలింగ్ బూత్‌లో బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు. పంద్రాగస్టుకల్లా రుణమాఫీ పూర్తి చేస్తానని దేవుళ్లపై రేవంత్ రెడ్డి ఒట్లు పెట్టిండని హరీశ్‌రావు గుర్తుచేశారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీలు, గ్యారంటీలు, గారడీలపై మెదక్ ప్రజలు నిలదీస్తారని ఇటువైపు చూడటం లేదని పేర్కొన్నారు. మెదక్‌లో రేవంత్ రెడ్డి ఒక్క వార్డులో కూడా గెలవడని తెలిపారు. రేవంత్ రెడ్డి జాబ్ క్యాలెండర్ లేదు కానీ.. స్కామ్ క్యాలెండర్ అయితే ఇచ్చిండని విమర్శించారు. ప్రతి నెల ఏదో ఒక కుంభకోణం తెరపైకి తీసుకొచ్చాడని తెలిపారు. మున్సిపల్ ఎన్నికల్లో రేవంత్ రెడ్డికి సురుకుపెట్టాలని అన్నారు. దుబ్బాక ఓటర్ల దెబ్బకు రేవంత్ రెడ్డికి దిమ్మ తిరగాలని అన్నారు. అలా కాకుండా కాంగ్రెస్‌కే ఓటేస్తే.. పథకాలు ఎగబెట్టినా నాకే ఓట్లు వేశారని రేవంత్ రెడ్డి అంటారని తెలిపారు. దుబ్బాకలో కాంగ్రెస్ ఏదైనా అభివృద్ధి చేస్తే చూపించాలని హరీశ్‌రావు డిమాండ్ చేశారు. మున్సిపల్ ఎన్నికల్లో డబ్బులు పంచి గెలవాలని రేవంత్ రెడ్డి అనుకుంటున్నాడని తెలిపారు. కేసీఆర్ ఇచ్చిన పథకాలు, అభివృద్ధితో పోలిస్తే ఈ డబ్బులు ఎంత అని ప్రశ్నించారు. దుబ్బాకలో బడి కట్టింది.. గుడి కట్టింది.. ఆస్పత్రి కట్టింది కేసీఆర్ అని గుర్తుచేశారు. రెండేళ్లలో వచ్చేది బీఆర్ఎస్ ప్రభుత్వమేనని.. దుబ్బాకను ఇంకా అభివృద్ధి చేసే బాధ్యత తమదేనని హామీ ఇచ్చారు. ఆరు గ్యారంటీలు అమలు కావాలంటే రేవంత్ రెడ్డికి బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు. రేవంత్ రెడ్డి నోరు విప్పితే బూతులు తప్ప మంచిమాట రాదని అన్నారు. కేసీఆర్ హయాంలో భూముల విలువ పెరిగిందని హరీశ్‌రావు తెలిపారు. కానీ రేవంత్ రెడ్డి వచ్చాక భూముల ధరలు తగ్గడమే కాదు.. తెలంగాణ ప్రతిష్ట కూడా దిగజారిందని అన్నారు. రాష్ట్రంలో రేవంత్ రెడ్డి చేతిలో మోసపోని మనిషే లేడని పేర్కొన్నారు. హామీలు, గ్యారంటీల పేరుతో మోసం చేసి కాంగ్రెస్ నాయకులు అధికారంలోకి వచ్చారని విమర్శించారు. తెలంగాణ భవిష్యత్ గురించి ఆలోచించి ఓటేయాలని పిలుపునిచ్చారు. రేవంత్ రెడ్డికి చురుకు తగిలితేనే పథకాలు అమలవుతాయని స్పష్టం చేశారు. తెలంగాణ అభివృద్ధికి కారు గుర్తుపై ఓటేసి గెలిపించాలని పిలుపునిచ్చారు.

# కాంగ్రెస్‌కు కాదు.. బిఆర్ఎస్‌కు ఓటేయండి

## పటాన్‌చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్



**సంగారెడ్డి :** మున్సిపల్ ఎన్నికల వేళ పఠాన్‌చెరు కాంగ్రెస్ ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. మున్సిపల్ ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థులను గెలిపించాలని కార్యకర్తలకు ఆయన పిలుపునిచ్చారు. సోమవారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో కార్మిక సంఘం నాయకులతో నిర్వహించిన సమావేశంలో ఎమ్మెల్యే ఈ వ్యాఖ్యలు చేశారు. అయితే.. కొంతకాలంగా కాంగ్రెస్‌కు దూరంగా ఉంటున్న మహిపాల్ రెడ్డి, పార్టీపై అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. ఆయన సోదరుడు మధుసూదన్ రెడ్డి సహా కొందరు అనుచరులు ఇటీవల బీఆర్ఎస్‌లో చేరిన విషయం తెలిసిందే. కాంగ్రెస్ ప్రభుత్వం నుంచి తమ నియోజకవర్గానికి ఎలాంటి ప్రయోజనాలు రాలేదన్న కారణంతో.. మహిపాల్ రెడ్డి అసంతృప్తితో ఉన్నట్లు తెలుస్తోంది. మున్సిపల్ ఎన్నికల తర్వాత ఆయన అధికారికంగా బీఆర్ఎస్‌లో చేరతారని రాజకీయ వర్గాల్లో జోరుగా ప్రచారం జరుగుతోంది. గతంలో బీఆర్ఎస్ నుంచి కాంగ్రెస్‌లోకి మారిన మహిపాల్ రెడ్డి.. ప్రస్తుతం ఆ పార్టీపై విమర్శలు చేయడం తీవ్ర చర్చనీయాంశంగా మారింది.

# స్పీకర్ తీరుపై విపక్షాల అసంతృప్తి

## అవిశ్వాస తీర్మానం ప్రవేశ పెట్టే యోచన

## ఖర్గేతో వివిధ పక్షాల నేతల భేటీలో చర్చ



**న్యూఢిల్లీ :** పార్లమెంటు బడ్జెట్ సమావేశాలు సజావుగా సాగకపోవడంతో ఇటు అధికార పక్ష సభ్యులు, అటు విపక్ష సభ్యులు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. గందరగోళ పరిస్థితుల మధ్య ఉభయసభల కార్యకలాపాలకు తరచు అంతరాయం కలుగుతోంది. సభలో తమను మాట్లాడేందుకు అనుమతించడం లేదంటూ విపక్షాలు ఆరోపిస్తున్నాయి. ఈ నేపథ్యంలో స్పీకర్ ఓం బిర్లాపై అవిశ్వాస తీర్మానం ప్రవేశపెట్టే యోచనలో విపక్షాలు ఉన్నట్టు విశ్వసనీయ వర్గాలు తెలిపాయి. ఇప్పటికే నోటీసులు కూడా ఇచ్చినట్టు చెబుతున్నారు. విశ్వాస తీర్మానం ప్రవేశపెట్టాలంటే 14 రోజుల ముందుగా నోటీసులు ఇవ్వాలి. ఆప్రకారం బడ్జెట్ రెండో విడత సమావేశాల్లో అవిశ్వాస తీర్మనం సభలో చర్చకు వచ్చే అవకాశం ఉంటుంది. బడ్జెట్ తొలి విడత సమావేశాలు జనవరి 28న ప్రారంభమై ఫిబ్రవరి 13తో ముగియనున్నాయి. రెండో విడత సమావేశాలు మార్చి 9న తిరిగి ప్రారంభమై ఏప్రిల్ 2 వరకూ జరుగుతాయి. కాగా, కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే కార్యాలయంలో సోమవారం ఉదయం జరిగిన సమావేశంలో అవిశ్వాస తీర్మానంపై నిర్ణయం తీసుకున్నట్టు తెలుస్తోంది. టీఎంసీ, డీఎంకే, వామపక్షాలు, సమాజ్‌వాదీ పార్టీ, శివసేన (యూబీటీ), ఎన్‌సీపీ (ఎస్పీ) తదితరల పార్టీల ఎంపీలు ఈ సమావేశంలో పాల్గొన్నట్టు సమాచారం. మరోవైపు, ప్రధానమంత్రి నరేంద్ర మోదీపై దాడికి సిద్ధమయ్యామంటూ తమపై అసత్య ఆరోపణలు చేయడాన్ని కాంగ్రెస్ మహిళా ఎంపీలు ఖండించారు. ఈ మేరకు లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లాకు లేఖ రాశారు. ప్రజాస్వామ్య పద్ధతిలో శాంతియుతంగా తాము నిరసన తెలిపామని, హింసకు దిగాలని తాము అనుకోలేదని, విపక్షాలను ఎదుర్కొనే ధైర్యం ప్రధానికి లేకపోవడం వల్లే భయపడి సభకు రాలేదని మహిళా ఎంపీలు ఆ లేఖలో పేర్కొన్నారు. లోక్‌సభ స్పీకర్ నిష్పక్షపాతంగా ఉండాలన్నారు. ఎంపిక చేసి మరీ 8 మంది విపక్ష ఎంపీలపై సస్పెన్షన్ వేటు వేశారని, మాజీ ప్రధానులపై బీజేపీ ఎంపీ అనుచిత వ్యాఖ్యలు చేస్తే పట్టించుకోలేదని అన్నారు. కాంగ్రెస్ ఎంపీ జోతిమణి, పలువురు మహిళా ఎంపీలు ఈ లేఖపై సంతకాలు చేశారు.

# సర్ ప్రక్రియను అడ్డుకోవద్దు

## బెంగాల్‌లో సర్ ప్రక్రియపై సుప్రీం ఆదేశం



**న్యూఢిల్లీ :** బెంగాల్‌లో నిర్వహిస్తున్న ప్రత్యేక సమగ్ర సవరణ పక్రియపై విచారణ సందర్భంగా సుప్రీంకోర్టు సోమవారంనాడు కీలక వ్యాఖ్యలు చేసింది. 'సర్' పక్రియకు అడ్డంకులు కల్పించే ఎలాంటి ప్రయత్నాలు చేయవద్దని రాష్ట్ర ప్రభుత్వాలకు స్పష్టం చేసింది. ఏదైనా బెటర్‌మెంట్ చేయాల్సిన అవసరం వచ్చినట్లయితే తామే కల్పించుకుంటామని తెలిపింది. పశ్చిమ బెంగాల్‌లో 'సర్' పక్రియను ఫిబ్రవరి 14 నుంచి 21వ తేదీ వరకూ మరో వారం పొడిగిస్తున్నట్టు పేర్కొంది. ఏవైనా ఆదేశాలు, స్పష్టత అవసరమైతే మేమే జారీ చేస్తాం. అంతేకానీ సర్ పక్రియను అడ్డుకోవడాన్ని మాత్రం అనుమతించం. అన్ని రాష్ట్రాలు దీన్ని అర్థం చేసుకోవాలి' అని సీజేఐ సూర్యకాంత్ స్పష్టం చేశారు. బెంగాల్‌లో ఎస్ఐఆర్ పక్రియను సవాలు చేస్తూ పశ్చిమబెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ దాఖలు చేసిన పిటిషన్‌పై కోర్టు తాజా వ్యాఖ్యలు చేసింది. సీజేఐ సూర్యకాంత్, జస్టిస్ జోయ్‌మాల్యా బాగ్చీ, జస్టిస్ విపుల్ ఎం పంచోలితో కూడిన ధర్మాసనం ఈ పిటిషన్‌పై విచారణ జరిపింది. ఎస్ఐఆర్ పక్రియలో 8,500 మంది ఆఫీసర్లు పాల్గొంటున్నట్టు విచారణ సందర్భంగా సీజేఐ పేర్కొన్నారు. ఈ పని ముందే చేసి ఉంటే తాము ఆమోదించి ఉండేవాళ్లమన్నారు. మైక్రో-అబ్జర్వర్ల స్థానంలో ఉపయోగించుకుంటున్న 8,000 మంది గ్రూప్-బి ఆధికారుల పేర్లు పంపడంలో ఎందుకు జాప్యం జరిగిందని బెంగాల్ ప్రభుత్వాన్ని సీజేఐ ప్రశ్నించారు. ఫిబ్రవరి 4న తాము ఆదేశాలిస్తే ఫిబ్రవరి 7వ తేదీ మధ్యాహ్నం 12 గంటల వరకూ ఎందుకు పంపించలేదని మమతాబెనర్జీని ప్రస్తావిస్తూ ప్రశ్నించారు. బెంగాల్ ప్రభుత్వం తరఫు న్యాయవాది అభిషేక్ మను సింఘ్వి తన వాదన వినిపిస్తూ, ఎన్నికల కమిషన్ ఎప్పుడూ బి-గ్రూప్ ఆఫీసర్లను అడగలేదని, అలాంటి రిక్వెస్ట్ కూడా ఎప్పుడూ చేయలేదని చెప్పారు. ఓటర్ల స్థానికతను నిరూపించుకునేందుకు ఎన్నికల కమిషన్ అవకాశం ఇవ్వడం లేదని బెంగాల్ ప్రభుత్వ న్యాయస్థానం దృష్టికి తెచ్చింది. దీంతో డాక్యుమెంట్ల వెరిఫికేషన్, ఎన్నికల తుది జాబితా గడువును మరో వారం రోజుల పాటు ఫిబ్రవరి 21 వరకూ పొడిగిస్తున్నట్టు ధర్మాసనం పేర్కొంది.

# డిజిటల్ అరెస్టు మోసాలపై సుప్రీం కీలక వ్యాఖ్యలు

## సైబర్ నేరగాళ్లు రూ.54వేల కోట్లు కొల్లగొట్టారని ఆందోళన

## ఆర్‌బిఐ, బ్యాంకులు, టెలి కమ్యూనికేషన్‌లు ఉమ్మడి కార్యాచరణ చేయాలి

**న్యూఢిల్లీ :** దేశంలో డిజిటల్ అరెస్టు మోసాలు పెరిగిపోవడంపై సుప్రీంకోర్టు కీలక వ్యాఖ్యలు చేసింది. ఈ కేసుల్లో సైబర్ నేరగాళ్లు రూ.54వేల కోట్లు కొల్లగొట్టారని, ఇది భారీ దోపిడీ అంటూ ఆందోళన వ్యక్తంచేసింది. దోచుకున్న సొమ్ము చిన్నరాష్ట్రాల బడ్జెట్ కంటే ఎక్కువగా ఉందని పేర్కొంది. ఈ మోసాలపై అత్యున్నత న్యాయస్థానంలో తాజాగా విచారణ జరిగింది. వాటికి చెక్ పెట్టేందుకు ఆర్‌బీఐ, బ్యాంకులు, టెలికమ్యూనికేషన్ విభాగం సంప్రదింపులతో నిర్ణీత ప్రమాణాల కార్యాచరణను రూపొందించాలని కేంద్రాన్ని ఆదేశించింది. అందుకు నాలుగువారాల గడువు ఇచ్చింది. ఈ నేరాలకు కొందరు బ్యాంకు అధికారుల నిర్లక్ష్యం, కుట్ర కూడా కారణం కావొచ్చని తీవ్ర వ్యాఖ్యలు చేసింది. ఆర్‌బీఐ, బ్యాంకుల నుంచి సకాలంలో చర్యలు ఉండాలని ఆదేశించింది. డిజిటల్ అరెస్టు కేసుల్లో పరిహారం విషయమై ఆర్‌బీఐ, టెలికమ్యూనికేషన్ విభాగం, ఇతర విభాగాలు సంయుక్తంగా సమావేశంకావాలని సూచించింది. తదుపరి విచారణను నాలుగువారాలకు వాయిదా వేసింది. ఇదిలా ఉంటే.. డిజిటల్ ఆర్థిక మోసాలు పెరుగుతున్న నేపథ్యంలో, బ్యాంకింగ్ వినియోగదార్లకు రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్‌బీఐ)ఉపశమనాన్ని ప్రకటించిన సంగతి తెలిసిందే. ఒక మోసపూరిత లావాదేవీకి రూ.25,000 వరకు పరిహారాన్ని అందివ్వనుంది. మోసగాళ్లకు వన్ టైం పాస్‌వర్డ్ ఇవ్వడం ద్వారా, డబ్బులు పోగొట్టుకున్న వారికీ ఈ పరిహారం అందుతుందని ఆర్‌బీఐ గవర్నర్ సంజయ్ మల్హోత్రా పేర్కొన్నారు. అయితే ఆ లావాదేవీలు దురుద్దేశంతో కూడుకున్నవి కాకుండా ఉండాలన్నారు.

# నాయకత్వ లక్షణం... నిర్భయత్వం!

## ఇతరుల నుంచి నేర్చుకునే వాడే నిజమైన నాయకుడు
## నిర్భయంగా ఉంటాడు..
## సొంత దారిని వదులుకోడు
## బాధ్యత తీసుకుంటాడు.
## మీపైన నమ్మకం పెంచుకోవాలి.
## పరీక్షలను పండుగలా జరుపుకోవాలి
## పరీక్షా పే చర్చలో విద్యార్థులకు ప్రధాని నరేంద్ర మోడీ పాఠాలు



**న్యూఢిల్లీ:** నాయకత్వం అంటే ఎన్నికల్లో పోటీ చేయడం కాదు, స్పీచ్లు ఇవ్వడం కాదు, పార్టీలు ఏర్పాటు చేయడం కాదని ప్రధాని నరేంద్ర మోడీ అన్నారు. సోమవారమిక్కడ పరీక్షా పే చర్చ 2026 ఎపిసోడ్ 2లో భాగంగా కోయంబత్తూర్ (తమిళనాడు), రాయ్పూర్ (ఛత్తీస్గఢ్), దేవ్మోగ్రా (గుజరాత్), గువాహటి (అసోం)లోని విద్యార్థులతో మాట్లాడారు. నాయకత్వం గురించి విద్యార్థులు అడిగిన ప్రశ్నలకు సమాధానాలిచ్చారు.

### నిర్భయత్వం నాయకత్వ లక్షణం

భవిష్యత్ లీడర్లుగా మీరు ఎలా ఉండాలని నేను ఆశిస్తున్నానం టే.. మీకు ఉండాల్సి న మొదటి, అతి ముఖ్యమైన గుణం నిర్భయత్వం. నాయకత్వం అంటే ఎన్నికల్లో పోటీ చేయడం కాదు, స్పీచ్లు ఇవ్వడం కాదు, పార్టీలు ఏర్పాటు చేయడం కాదు. నాయకత్వం అంటే చిన్న చిన్న పనులతో మొదలుపె ట్టడం. ఉదాహరణకు, రోడ్డు మీద చెత్తపడి ఉంటే దాన్ని ఎత్తి వేయడం. ఇది చూసి ఇతరులు కూడా మిమ్మల్ని అనుసరి స్తారు. ఇతరుల కోసం ఎదురు చూడకుండా మొదటగా మీరు చర్య తీసుకోవాలి అని మోడీ అన్నారు.

### ఇతరుల దృక్పథాన్ని అర్థం చేసుకోవాలి

నాయకత్వంలో మరో ముఖ్య గుణం- ఇతరుల దృక్పథాన్ని ముందుగా అర్థం చేసుకోవడం. మీరు వారిని అర్థం చేసుకుంటేనే వారు మీ మాటలను అర్థం చేసుకుంటారు. మీ ఆలోచనలను బలవంతంగా రుద్దకూడదు, వారికి స్పష్టంగా తెలియజేయాలి, వారిని ఒప్పించాలి. ఒక్కోసారి 10 మందికి కూడా మీ ఆలోచనలను స్పష్టంగా వివరించగలిగితే అది గొప్ప నాయకత్వం అవుతుందని ప్రధాని తెలిపారు.



### మీపైన నమ్మకం పెంచుకోవాలి

మీరు ముందుగా మీపైన నమ్మకం పెంచుకోవాలి. ఇతరులతో పోల్చుకోకూడదు. అది మీ ఆత్మవిశ్వా సాన్ని తగ్గిస్తుంది. నిజమైన నాయకుడు ఇతరుల కంటే మెరుగైన వారి నుంచి నేర్చుకుంటాడు. కానీ సొంతదారిని వదులుకోడు. ధైర్యంగా, భయం లేకుండా నిర్ణయాలు తీసుకోవాలి. సమస్యలు వచ్చినప్పుడు ఒత్తిడిలో కాకుండా శాంతంగా ఎదుర్కోవాలి అని మోడీ చెప్పారు. మీతోనే మార్పు మొదలు కావాలి

నాయకత్వం అంటే బాధ్యత తీసుకోవడం, ఉదాహ రణగా నిలబడటం. మీరు మార్పు మొదలుపెట్టండి. ఇతరులు మిమ్మల్ని అనుసరిస్తారు. ఇది రాజకీయా లకు మాత్రమే కాదు, జీవితంలో అన్ని రంగాల్లో వర్తిస్తుంది అని ప్రధాని అన్నారు. క్రమశిక్షణ, స్థిరత్వం లేకుండా ఏ సక్సెస్ రాదు. టె క్నాలజీ (ముఖ్యంగా ఏఐ)ని భయపడకుండా స్కిల్స్ పెంచు కోవడానికి ఉ పయోగించాలి. కానీ దానికి బానిసలు కాకూడ దు. సొంత ప్యాషన్ని అనుసరిం చాలి. స్టార్టప్లు చేయా లను కుంటే ధైర్యంగా మొదలు పెట్టాలి అని మోడీ తెలిపారు. తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల పాత్ర ముఖ్య మైన ది. వారి మద్దతుతో పాటు మీకు సొంతంగా బలంగా ఉ ండాలి. పరీక్ష లను పండుగలా జరుపుకోవాలి. పాజిటివ్గా ఎదుర్కో వాలని ప్రధాని సూచించారు.

# టెక్ కంపెనీల్లో ఏఐ నిపుణుల నియామకాలు

## వీసా ఖర్చులకు వెనకాడని ప్రముఖ సంస్థలు

**న్యూఢిల్లీ :** భవిష్యత్తు ఏఐదే అని అమెరికా టెక్ కంపెనీలు బలంగా నమ్ముతున్నాయి. భారీగా పెట్టుబడులు కుమ్మరిస్తున్నాయి. అంతేకాకుండా, ఈ రంగానికి చెందిన విదేశీ నిపుణులను హెచ్-1బీ వీసాల ద్వారా పెద్ద ఎత్తున నియమించుకుంటున్నాయి. వీసా ఫీజులు పెరిగినప్పటికీ అమెరికా టెక్ సంస్థలు అక్కడి కార్మిక శాఖకు వీసా పిటిషన్లు దరఖాస్తు చేసుకుంటున్నాయి. నేషనల్ ఫౌండేషన్ ఫర్ అమెరికన్ పాలసీ (ఎన్ఎఫ్ఏపీ) సంస్థ జరిపిన అధ్యయనంలో ఈ వివరాలు వెల్లడయ్యాయి. అమెజాన్, మెటా, గూగుల్, మైక్రోసాఫ్ట్ యాపిల్ 2025 ఆర్థిక సంవత్సరంలో విదేశీ-యుల నియామకాల కోసం సమర్పించిన లేబర్ కండీషన్ అప్లికేషన్లలో(ఎల్‌సీఏ) మెజారిటీ ఏఐ సంబంధిత ఉద్యోగాలవే. ఫారినర్ల తరఫున హెచ్-1బీ పిటిషన్ల దాఖలకు మునుపు కంపెనీలు ఎల్‌సీఏను దాఖలు చేస్తాయన్న విషయం తెలిసిందే. అమెజాన్ సమర్పించిన



60 శాతం ఎల్‌సీఏ దరఖాస్తులు ఏఐ సంబంధిత ఉద్యోగాల కోసమేనని ఎన్ఎఫ్ఏపీ అధ్యయనంలో తేలింది. మెటా ఎల్‌సీఏ దరఖాస్తుల్లో 58 శాతం, గూగుల్ ఎల్‌సీఏ దరఖాస్తుల్లో 71 శాతం ఏఐ సంబంధిత ఉద్యోగాలవేనని తెలిసింది. ఏఐ రంగంలో నిలదొక్కుకునేందుకూ అమెరికా సంస్థలు విదేశీ నిపుణులపై ఆధారపడుతున్నాయని విశ్లేషకులు చెబుతున్నారు. ఫోర్బ్స్ కథనం ప్రకారం, అమెరికన్ టెక్ కంపెనీలు ఇప్పటికే ఏఐపై భారీగా పెట్టుబడులు పెడుతున్నాయి. ఇదే క్రమంలో ప్రతిభావంతులైన విదేశీ ఉద్యోగుల వీసా ఖర్చుల విషయంలో కూడా వెనకాడట్లేదు. ఖర్చులు తగ్గించుకునేందుకే కంపెనీలు హెచ్-1బీ వీసాదారులకు ఉద్యోగాలు ఇస్తాయన్న విమర్శ ఇకపై చెల్లుబాటు కాదని కూడా విశ్లేషకులు కామెంట్ చేస్తున్నారు. 1990-2010 మధ్య కాలంలో అమెరికా ఉత్పాదకతలో 30 శాతం -50 శాతం స్టెమ్ రంగాలకు చెందిన విదేశీ నిపుణులు కారణమని కొందరు ఆర్థికవేత్తలు అంచనావేశారు. ఏఐ రంగంలో అమెరికా అగ్రగామిగా ఉండాలని అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఇప్పటికే పలుమార్లు చెప్పారు. అయితే, వలసలపై ఆయన అమలు చేస్తున్న కఠిన ఆంక్షల కారణంగా అమెరికా వెనకబడే అవకాశం ఉందన్న కామెంట్స్ కూడా వినిపిస్తున్నాయి.

# సీఎం వ్యాఖ్యలపై మండిపడ్డ గొగోయ్

## పాక్‌తో సంబంధాలు అండగట్టడంపై ఆగ్రహం

## చట్టపరంగా చర్యలు తప్పవని హెచ్చరిక

**గౌహతి :** అస్సాంలో రాజకీయ వాతావరణం సోమవారంనాడు ఒక్కసారిగా వెడెక్కింది. తన కుటుంబానికి పాకిస్థాన్ ఏజెంట్ అలీ తౌఖీర్ షేక్‌తో సంబంధాలున్నాయంటూ ముఖ్యమంత్రి హిమంత బిశ్వ శర్మ చేసిన ఆరోపణలపై లోక్‌సభలో కాంగ్రెస్ పక్ష ఉపనేత గౌరవ్ గొగోయ్ మండిపడ్డారు. 'సిట్' నివేదికను ముఖ్యమంత్రి తొక్కిపెట్టారని ఆరోపించారు. తన భార్య, మైనర్ పిల్లలను కూడా ఇందులోకి లాగారని, వారిపై అసంబద్ధమైన, తప్పుడు ఆరోపణలు చేసిన సీఎంపై చట్టపరంగా ముందుకు వెళ్తామని చెప్పారు. గొగోయ్ 2013లో పాకిస్థాన్ వెళ్లడాన్ని హిమంత బిశ్వ శర్మ సామాజిక మాధ్యమం 'ఎక్స్'లో తాజాగా ప్రశ్నించారు. వీసా పర్మిషన్ ఉన్న ప్రాంతాలకు, ఆయన పర్యటించిన లొకేషన్లకు మధ్య తేడాలున్నాయని అన్నారు. తక్షశిల అంటూ గొగోయ్ చెప్పిన ప్రదేశం ఇస్లామాబాద్‌లో లేదని, పాకిస్థాన్‌లోని రావల్పిండి జిల్లాలో ఉందని అన్నారు. ఇది అనేక ప్రశ్నలకు తావిస్తోందన్నారు. లాహోర్, కరాచీ, ఇస్లామాబాద్‌లకు మాత్రమే పర్యటనకు వీసా అనుమతిస్తుంటే ఆయన తక్షశిల ఎలా వెళ్లారని నిలదీశారు. నిర్దేశిరచిన ప్రదేశాల్లో మినహా ఇతర చోట్లకు వెళ్లేందుకు పాకిస్థాన్ ఇమిగ్రేషన్ రూల్స్





అనుమతించవన్నారు. రావల్పిండిలో పాకిస్థాన్ ఆర్మీ జనరల్ హెడ్‌క్వార్టర్స్ కూడా ఉందన్నారు. గొగోయ్ వెళ్లడానికి ఎలా అనుమతించారని ప్రశ్నించారు. ఇది జాతీయ భద్రతకు సంబంధించిన అంశమని అన్నారు.

శర్మ ఆరోపణలపై గౌరవ్ గొగోయ్ వెంటనే స్పందించారు. శర్మ కుటుంబంపై భూముల ఆరోపణలున్నాయని, వాటి నుంచి దారి మళ్లించేందుకే తమపై వివాదాలు సృష్టిస్తున్నారని గౌహతిలో మీడియాతో మాట్లాడుతూ గొగోయ్ చెప్పారు. తనకు పాక్‌తో సంబంధాలున్నట్టు రుజువు చేసే ఎలాంటి సమాచారం లేకపోవడంతో 'సిట్' నివేదికను ముఖ్యమంత్రి తొక్కిపెట్టారని తెలిపారు. ఆయన చెప్పినట్టు ఇది జాతీయ భద్రతా అంశమే అయితే ఆరు నెలలుగా ఎందుకు ఖాళీగా కూర్చున్నారని ప్రశ్నించారు. 'సిట్ నివేదికలో ఎలాంటి ర-ుజువులు లేవన్నదే అసలైన నిజం' అని చెప్పారు. కాంగ్రెస్ పార్టీ జనసమీకరణ జరుపుతుండటం, ప్రజాదరణ పెరుగుతుండటం చూసి ముఖ్యమంత్రి ప్రెస్‌కాన్ఫరెన్స్ అంటూ తనపై ఆరోపణలు దిగారని తెలిపారు. ముఖ్యమంత్రి కుటుంబానికి 12,000 బిఘాల భూములున్నట్టు తాము వెల్లడించడంతో ఆయన తాజా డ్రామాకు తెరలేపారని అన్నారు. తన భార్య పాకిస్థాన్‌కు వెళ్లడం నిజమేనని, అయితే వృత్తి సంబంధమైన పనిలో భాగంగానే అక్కడికి వెళ్లాల్సి వచ్చిందని గొగోయ్ చెప్పారు. ఆమెతో పాటు తాను 2013లో పది రోజుల పాటు పాక్ వెళ్లానని, ఇందులో రహస్యం కానీ చట్టవ్యతిరేకం కానీ ఏదీ లేదని వివరించారు. విచారణలో జోక్యం చేసుకుంటున్నారనే ఆరోపణలపై కూడా గొగోయ్ తోసిపుచ్చారు. సిట్ తన పని తాను చేసుకు వెళ్తుందని, సిట్ తన నివేదికను బహిర్గతం చేయాలని తాను మొదటి రోజు నుంచి చెబుతూనే ఉన్నానని అన్నారు. సోషల్ మీడియా వీడియోలతో విషప్రచారం చేస్తున్నారని తప్పుపట్టారు. ముఖ్యమంత్రిపై చట్టపరంగా ముందుకు వెళ్తామని గొగోయ్ స్పష్టం చేశారు.



## ఒమన్‌పై జింబాబ్వే విజయం

టీ20 వరల్డ్ కప్ 2026లో భాగంగా శ్రీలంకలోని కొలంబో వేదికగా సోమవారం జరిగిన జింబాబ్వే--ఒమన్ మ్యాచ్‌లో జింబాబ్వే జట్టు అద్భుత ప్రదర్శనతో ఎనిమిది వికెట్ల తేడాతో ఘన విజయం సాధించింది. బౌలింగ్‌లో కట్టుదిట్టమైన ప్రదర్శన, బ్యాటింగ్‌లో ధాటైన ఆటతో ప్రత్యర్థిని చిత్తుగా ఓడించి కీలక పాయింట్లు దక్కించుకుంది. టాస్ గెలిచిన జింబాబ్వే కెప్టెన్ ముందుగా బౌలింగ్ ఎంచుకోవడంతో ఒమన్ జట్టు తొలుత బ్యాటింగ్‌కు దిగింది. అయితే ప్రారంభం నుంచే జింబాబ్వే బౌలర్లు ఒత్తిడి పెంచడంతో ఒమన్ బ్యాటింగ్ పూర్తిగా కుదేలైంది. పవర్‌ప్లేలోనే వికెట్లు వరుసగా పడిపోవడంతో స్కోరు బోర్డు నెమ్మదించింది. టాప్ ఆర్డర్ బ్యాటర్లు పెద్దగా రాణించలేక సింగిల్ డిజిట్ స్కోర్లకే వెనుదిరగడంతో జట్టు కష్టాల్లో పడింది. అమీర్ ఖలీమ్ (5), జతీందర్ సింగ్ (5), హమ్మద్ మీర్జా (0), కరణ్ సోనావాలే (0), వసీమ్ అలీ (3) వరుసగా ఔటవడంతో ఒమన్ 30 పరుగులకే ఐదు వికెట్లు కోల్పోయింది. ఈ దశలో వినాయక్ శుక్లా మాత్రం ఓ వైపు నిలబడి జట్టును ఆదుకునే ప్రయత్నం చేశాడు. అతడు 28 పరుగులతో టాప్ స్కోరర్‌గా నిలిచాడు. సుఫ్యాన్ మెహమూద్ 25 పరుగులు, నదీమ్ ఖాన్ 20 పరుగులు చేయడంతో కొంతమేర స్కోరు పెరిగింది. వినాయక్ శుక్లా-- సుఫ్యాన్ మెహమూద్ జంట ఆరో వికెట్‌కు విలువైన భాగస్వామ్యం నెలకొల్పినా, మిగతా బ్యాటర్లు విఫలమయ్యారు. దీంతో ఒమన్ జట్టు 19.5 ఓవర్లలో 103 పరుగులకే ఆలౌటైంది. జింబాబ్వే బౌలింగ్ విభాగంలో రిచర్డ్ నగరవ, బ్లెస్సింగ్ ముజరబానీ, బ్రాడ్ ఎవాన్స్ అద్భుతంగా బౌలింగ్ చేసి తలో మూడు వికెట్లు పడగొట్టారు. సికందర్ రజా ఒక వికెట్ సాధించాడు. కట్టుదిట్టమైన లైన్ అండ్ లెంగ్త్‌తో ఒమన్ బ్యాటర్లను పూర్తిగా అదుపులో ఉంచారు. 104 పరుగుల స్వల్ప లక్ష్యంతో బ్యాటింగ్‌కు దిగిన జింబాబ్వే ఆరంభం నుంచే దూకుడు ప్రదర్శించింది. ఓపెనర్లు వేగంగా పరుగులు రాబట్టి ఒమన్ బౌలర్లపై ఒత్తిడి తెచ్చారు. తక్కువ లక్ష్యం కావడంతో ఎలాంటి రిస్క్ లేకుండా ప్లాన్ ప్రకారం బ్యాటింగ్ చేశారు. బ్రియాన్ బెన్నెట్ చక్కటి టైమింగ్‌తో షాట్లు ఆడుతూ స్కోరు వేగాన్ని పెంచాడు. అతడు 48 పరుగులతో నాటౌట్‌గా నిలిచి జట్టును విజయతీరాలకు చేర్చాడు. మరోవైపు బ్రెండన్ టేలర్ 31 పరుగులతో మంచి సహకారం అందించాడు. మధ్యలో రెండు వికెట్లు కోల్పోయినా మ్యాచ్‌పై ఎక్కడా ఒత్తిడి కనిపించలేదు. కేవలం 13.3 ఓవర్లలోనే 2 వికెట్ల నష్టానికి 106 పరుగులు చేసి జింబాబ్వే విజయం సాధించింది. వేగవంతమైన ఛేజ్‌తో నెట్ రన్ రేట్ కూడా మెరుగుపరుచుకుంది. మొత్తంగా ఈ మ్యాచ్‌లో జింబాబ్వే అన్ని విభాగాల్లో ఆధిపత్యం చాటింది. బౌలర్లు కట్టుదిట్టంగా ఆడి ప్రత్యర్థిని తక్కువ స్కోరుకే పరిమితం చేయగా, బ్యాటర్లు ఎలాంటి తడబాటు లేకుండా లక్ష్యాన్ని ఛేదించారు. ఈ విజయంతో టోర్నీలో జింబాబ్వే హోప్స్ మరింత పెరిగాయి. మరోవైపు ఒమన్ జట్టు బ్యాటింగ్ వైఫల్యం కారణంగా నిరాశలో మిగిలింది. తదుపరి మ్యాచ్‌లలో ఒమన్ పుంజుకోవాల్సిన అవసరం ఉండగా, ఇదే జోరును కొనసాగించాలని జింబాబ్వే లక్ష్యంగా పెట్టుకుంది.

## చరిత్ర సృష్టించిన స్కాట్లాండ్

### ఇటలీపై 207 పరుగుల భారీ స్కోర్



టీ20 వరల్డ్‌కప్‌లో అనూహ్యంగా అవకాశం దక్కించుకున్న పసికూన స్కాట్లాండ్ చరిత్ర సృష్టించింది. సోమవారం ఇటలీతో జరిగిన మ్యాచ్?లో స్కాట్లాండ్ 207 పరుగులు చేసింది. దీంతో టీ20 వరల్డ్‌కప్ చరిత్రలో అరుదైన ఘనత సాధించింది. అదీనూ తాము ఈ టోర్నీలో ఆడిన రెండో మ్యాచ్‌లోనే ఈ రికార్డు కొట్టడం విశేషం. మరి ఆ రికార్డ్ ఏంటంటే ఈ మ్యాచ్‌లో తొలుత బ్యాటింగ్ చేసిన స్కాట్లాండ్ బ్యాటర్లు ధనాధన్ ఇన్నింగ్స్‌తో రెచ్చిపోయారు. ఓపెనర్ జార్జ్ మున్సీ (84 పరుగులు), బ్రెండన్ మెక్‌ముల్లెన్ (41 పరుగులు, 18 బంతుల్లోనే), మైకెల్ లీస్క్ (22 పరుగులు, 5 బంతుల్లోనే) రఫ్ఫాడించారు. మిచెల్ జోన్స్ (37 పరుగులు) రాణించాడు. స్కాట్లాండ్ నిర్ణీత 20 ఓవర్లలో నాలుగు వికెట్ల నష్టానికి 207 పరుగులు చేసింది. దీంతో టీ20 వరల్డ్‌కప్‌లో 200o పరుగులు చేసిన తొలి అసోసియేట్ టీమ్ (టెస్టు హోదా లేని జట్టు)గా రికార్డు సృష్టించింది. ఈ క్రమంలోనే యూఎస్ఏ (197-3) రికార్డ్‌ను బ్రేక్ చేసింది. 2024లో కెనడాపై యూఎస్ఏ 197-3 స్కోర్ చేసింది. ఈ మ్యాచ్‌కు ముందు ఇదే టీ20 వరల్డ్‌కప్‌లో అసోసియేట్ టీమ్ చేసిన అత్యధిక స్కోర్‌గా ఉంది. తాజాగా ఆ రికార్డ్‌ను స్కాట్లాండ్ బ్రేక్ చేసింది. ఇక మ్యాచ్ విషయానికొస్తే, స్కాట్లాండ్ 73 పరుగుల భారీ తేడాతో నెగ్గి ఈ టోర్నీలో బోణీ కొట్టింది. 208 పరుగుల ఛేదనలో ఇటలీ 16.4 ఓవర్లలో 134 పరుగులు చేసింది. ఛేదనలో తొలి బంతికే ఓపెనర్ జస్టిన్ మోస్కా (0) లీస్క్ బౌలింగ్‌లో ఔట్ అయ్యాడు. బెన్ మానేటి (52 పరుగులు) హాఫ్ సెంచరీతో అదరగొట్టాడు. హ్యారీ మానేటి (37 పరుగులు), జేజే స్మన్ (22 పరుగులు) రాణించినా మాత్రమే రాణించారు. అయితే 12 ఓవర్లు ముగిసేసరికి ఇటలీ 114-3తో పటిష్ఠంగానే నిలిచింది. కానీ, ఆ తర్వాతే అసలు ఆట మొదలైంది. స్కాట్లాండ్ బౌలర్లు పట్టుబిగించి వరుసగా వికెట్లు కూల్చారు. వరుసగా 14 ఓవర్లో ఒకటి, 15వ ఓవర్లో రెండు, 16 ఓవర్లో ఒకటి, 17వ ఓవర్లో రెండు వికెట్లు పడ్డాయి. అంటే చివరి 7 వికెట్లను ఇటలీ జట్టు కేవలం 21 పరుగుల వ్యవధిలో కోల్పోయింది. దీంతో స్కాట్లాండ్ భారీ విజయం ఖాతాలో వేసుకుంది. మైకెల్ లీస్క్ 4, మార్క్ వాట్ 2, బ్రాడ్, బ్రాడ్ వీల్, డావిసన్ తలో 1 వికెట్ దక్కించుకున్నారు. అటు బ్యాటు, ఇటు బంతితో రాణించిన మైకెల్ లీస్క్‌కు 'ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్' అవార్డు లభించింది.

# నమీబియాతో తలపడేందుకు సిద్ధమవుతోన్న టీమిండియా




టీమిండియా తొలి మ్యాచ్ లో అమెరికాతో తలపడి విజయం సాధించింది. ఇక రెండో మ్యాచ్ లో నమీబియాతో తలపడేందుకు సిద్ధమవుతోంది. ఈ క్రమంలో తొలి మ్యాచ్ లో చోటు దక్కని ఇద్దరి ప్లేయర్లు రెండో మ్యాచ్ లో ఆడే అవకాశం ఉందని వార్తలు వినిపిస్తున్నాయి. కోచ్ గంభీర్ కూడా ఈ ఇద్దరిని ఆడించాలని ఫిక్స్ అయినట్లు తెలుస్తోంది. ప్రాక్టీస్ లో ఈ ఇద్దరు టీమిండియా యాజమాన్యాన్ని ఆకట్టుకున్నారని, అందుకే నమీబియాతో ఆడించాలని ప్లాన్ చేస్తున్నట్లు తెలుస్తోంది. ఆ ఇద్దరు ఎవరో ఇప్పుడు చూద్దాం.. ప్రస్తుతం లీగ్ దశ మ్యాచ్ లు జరగుతున్నాయి. అన్ని జట్లు కూడా తమ స్క్వాడ్ లను బలోపేతం చేసేందుకు బెంచ్ ఆటగాళ్లకు కూడా అవకాశాలు ఇవ్వాలని చూస్తోంది. ఈ క్రమంలో టీమిండియా కూడా తమ బెంచ్ బలాన్ని టెస్ట్ చేయాలని చూస్తోంది. అందుకే సూపర్ 8 కు ముందు బెంచ్ ఆటగాళ్లను బరిలోకి దించనుంది. ఫిబ్రవరి 12న ఢిల్లీలో నమీబియాతో జరిగే తదుపరి మ్యాచ్ కు ముందు ప్లేయింగ్ 11లో మార్పు జరగనుంది. తొలి మ్యాచ్ మిస్సయిన ఫాస్ట్ బౌలర్ జస్ప్రీత్ బుమ్రా జట్టులోకి రావడం ఖాయమైంది. మహ్మద్ సిరాజ్ స్థానంలో బుమ్రా రావొచ్చని భావిస్తున్నారు. కానీ తొలి మ్యాచ్ లో సిరాజ్ అద్భుతంగా ఆకట్టుకున్నాడు. మరి నమీబియాతో సిరాజ్ ను తప్పించే ప్రయత్నం చేస్తారా లేదా అని చూడాలి. అలాగే, రింకూ సింగ్ స్థానంలో సంజూ శాంసన్ కు అవకాశం ఇవ్వవచ్చని తెలుస్తోంది. అమెరికాతో జరిగిన మ్యాచ్ లో రింకూ విఫలమైన సంగతి తెలిసిందే. దీంతో లీగ్ దశలోనే కాంబినేషన్ ప్రయత్నాలు చేసేందుకు గంభీర్ సంచలన నిర్ణయాలు తీసుకునే ఛాన్స్ ఉంది. బుమ్రా స్థానంలో ప్లేయింగ్ 11లోకి వచ్చిన సిరాజ్.. కీలక దశలో అమెరికా 2 వికెట్లు పడగొట్టి, భారత జట్టును ఆధిక్యంలోకి తీసుకెళ్లాడు. తన 4 ఓవర్లలో 29 పరుగులు ఇచ్చి 3 వికెట్లు పడగొట్టాడు. మరోవైపు రింకూ సింగ్ కేవలం 14 బంతుల్లో 6 పరుగులు మాత్రమే చేశాడు. భారత జట్టు తదుపరి మ్యాచ్ లను పరిశీలిస్తే.. ఫిబ్రవరి 12 న నమీబియాతో, ఫిబ్రవరి 15 న పాకిస్తాన్ జట్టుతో, ఇక చివరి మ్యాచ్ ఫిబ్రవరి 18న నెదర్లాండ్స్ తో తలపడనుంది. ముఖ్యంగా నమీబియాతో మ్యాచ్ లో ప్రయోగాలకే పట్టం కట్టేందుకు గంభీర్ సిద్ధమైనట్లు తెలుస్తుంది. ఆ తర్వాత పాకిస్తాన జట్టుతో మ్యాచ్ జరుగుతుందా లేదా తెలియదు. ఒకవేళ జరిగితే, దాయాదిపై బలమైన జట్టుతో బరిలోకి దిగాలని గంభీర్ చూస్తున్నాడు.

### కోలుకుంటున్న బుమ్రా, అభిషేక్ శర్మ


టీ20 వరల్డ్ కప్ 2026ను టీమిండియా విజయంతో ప్రారంభించింది. అయితే అతికష్టమ్మీద తొలి మ్యాచులో అమెరికాపై భారత జట్టు 29 పరుగుల తేడాతో నెగ్గిందని తెలిసిందే. అయితే నమీబియాతో మ్యాచ్‌కు ముందు టీమిండియాకు ఓ సవాల్ ఎదురైంది. తరువాత మ్యాచ్‌లో గత మ్యాచ్ స్టార్ కు అవకాశం దక్కపోవచ్చు. మహమ్మద్ సిరాజ్ తరువాత మ్యాచ్ ఆడే అవకాశాలు తక్కువగా ఉన్నాయి. అభిషేక్ శర్మ ఆరోగ్యం కూడా బాగాలేదని, మరోవైపు జస్ప్రీత్ బుమ్రా కూడా అనారోగ్యం కారణంగానే తొలి మ్యాచ్ ఆడలేదని తెలిసిందే. భారత క్రికెట్ జట్టు లో వరుస విజయాలు సాధిస్తున్న జట్టుగా నిలిచింది. గత వరల్డ్ కప్ లో ఒక్క ఓటమి కూడా లేకుండా రోహిత్ శర్మ జట్టుకు ట్రోఫీని అందించాడు. ఈ వరల్డ్ కప్ తొలి మ్యాచులో భారత బ్యాటర్లు అమెరికా బౌలర్లను ఎదుర్కోలేక ఇబ్బంది పడ్డారు. అయితే కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్‌ను మినహాయిస్తే, మరే ఇతర బ్యాటర్ అంతగా రాణించలేదు. అభిషేక్ శర్మ, శివమ్ దూబే గోల్డెన్ డక్ కాగా, అభిషేక్ ఆ తర్వాత ఫీల్డింగ్ చేయడానికి కూడా ఫీల్డ్ లోకి దిగలేదు. అభిషేక్ ఇంకా పూర్తిగా కోలుకోలేదని అతడికి కడుపునొప్పి, అస్వస్థత అని సూర్యకుమార్ ధృవీకరించాడు. వాతావరణం కారణంగా స్టార్ పేసర్ జస్ప్రీత్ బుమ్రాకు జ్వరంతో బాధ పడుతున్నాడు. మరోవైపు అభిషేక్ పరిస్థితి దాదాపు అంతేనని సూర్యకుమార్ చెప్పాడు. అయితే, అభిషేక్‌కు కడుపు నొప్పి ఉందని, నెక్ట్స్ మ్యాచ్ నమీబియాతో బరిలోకి దిగుతాడని సిరాజ్ తెలిపాడు. అంతా బాగానే ఉంది, కడుపు నొప్పి, స్వల్ప అస్వస్థత కారణంగా ఫీల్డింగ్ చేయడానికి రాలేదని తెలిపాడు. నమీబియాతో జరిగే మ్యాచ్‌లో సిరాజ్ జట్టు నుంచి బయటకు వెళ్లనున్నాడు. వాషింగ్టన్ సుందర్ ఢిల్లీలో టీమిండియాతో చేరతాడని సూర్యకుమార్ తెలిపాడు. భారత్ తమ నెక్ట్స్ మ్యాచ్ గురువారం, ఫిబ్రవరి 12న ఢిల్లీలోని అరుణ్ జైట్లీ స్టేడియంలో ఆడనుంది. జస్ప్రీత్ బుమ్రా కోలుకుని తిరిగి జట్టుతో చేరే అవకాశం ఉంది. జస్ప్రీత్ బుమ్రా వైరల్ ఫీవర్ కారణంగా అమెరికాతో జరిగిన తొలి మ్యాచ్ ఆడలేదు, అందుకే అర్ష్‌దీప్ సింగ్‌తో పాటు హైదరాబాదీ మహ్మద్ సిరాజ్‌కు ప్లేయింగ్ 11లో అవకాశం ఇచ్చారు. సిరాజ్ టోర్నమెంట్ ప్రారంభానికి ఒక్కరోజు ముందు జట్టుతో చేరాడు. హర్షిత్ రాణా స్థానంలో జట్టులోకి వచ్చిన సిరాజ్ అవకాశాన్ని సద్వినియోగం చేసుకున్నాడు. యుఎస్ఎతో జరిగిన మ్యాచ్‌లో భారత్ తరపున మహ్మద్ సిరాజ్ అత్యధికంగా 3 వికెట్లు తీశాడు. పవర్‌ప్లేలోనే 2 వికెట్లు తీసి అమెరికాను దెబ్బతీసి జట్టుకు మంచి ప్రారంభం అందించాడు. కానీ నమీబియాతో మ్యాచ్ బుమ్రా ఆడితే, సిరాజ్ ప్లేయింగ్ 11లో చోటు కోల్పోతాడు. తొలి మ్యాచ్‌లో అద్భుతంగా బౌలింగ్ చేసినా బుమ్రా జట్టులోకి రావడంతో సిరాజ్‌ను బయటకు పంపించవచ్చు.

## ఐసీసీ ముందు పాకిస్తాన్ గొంతెమ్మ కోరికలు

టి20 ప్రపంచకప్ 2026 ఘనంగా ఆరంభమైంది. ఈసారి 20 జట్లతో టోర్నీ జరుగుతోంది. తొలి రెండు రోజుల్లో పసికూన జట్లు పెద్ద జట్లను దాదాపుగా ఓడించేంత పని చేశాయి. పాకిస్తాన్‌ను నెదర్లాండ్స్.. భారత్‌ను అమెరికా.. ఇంగ్లండ్‌ను నేపాల్ హడలెత్తించాయి. పాకిస్తాన్, ఇంగ్లండ్ అయితే త్రుటిలో ఓటముల నుంచి తప్పించుకున్నాయి. ఒకపక్క టి20 ప్రపంచకప్ జరుగుతుంటే మరోపక్క.. భారత్, పాకిస్తాన్ మ్యాచ్‌పై అనిశ్చితి ఇంకా నెలకొనే ఉంది. భారత్, పాకిస్తాన్ జట్లు గ్రూప్ 'ఎ'లో ఉన్నాయి. ఈ రెండు జట్ల మధ్య ఫిబ్రవరి 15న కొలంబో వేదికగా మ్యాచ్ జరగాల్సి ఉంది. అయితే ఈ మ్యాచ్‌ను తాము బాయ్‌కాట్ చేస్తున్నట్లుగా పాకిస్తాన్ క్రికెట్ బోర్డు ఇప్పటికే ప్రకటించింది. అయితే ఈ మ్యాచ్ ఆర్థిక విషయాలతో ముడిపడి ఉంది. దాంతో షెడ్యూల్ ప్రకారమే భారత్, పాకిస్తాన్ మ్యాచ్ జరిగేందుకు ఐసీసీ కృషి చేస్తుంది. ఈ క్రమంలో ఐసీసీ మధ్యవర్తిగా.. పీసీబీ, బీసీసీఐల మధ్య సమావేశం జరిగింది. ఈ సమస్యను పరిష్కరించడానికి ఆదివారం (ఫిబ్రవరి 08) ఐసీసీ ప్రతినిధులు లాహోర్‌లో పాకిస్థాన్ క్రికెట్ బోర్డుతో అత్యవసర సమావేశం నిర్వహించారు. ఈ మీటింగ్‌లో పాక్ ప్రభుత్వం తరపున పీసీబీ మూడు ప్రధాన డిమాండ్లను ఐసీసీ ముందు ఉంచింది. అయితే ఈ మూడు డిమాండ్లు పాకిస్థాన్ కోసం కాకుండా, టోర్నమెంట్ నుంచి తప్పుకున్న బంగ్లాదేశ్ కోసం ఉండటం గమనార్హం. బంగ్లాదేశ్‌కు నష్ట పరిహారం చెల్లించడం. టి20 ప్రపంచకప్ నుంచి తప్పుకున్న బంగ్లాదేశ్‌కు నష్టపరిహారం చెల్లించాలంటూ పీసీబీ కోరింది. అంతేకాకుండా ఈ నష్టపరిహారాన్ని భారీ మొత్తంలో ఇవ్వాలంటూ డిమాండ్ చేసింది. ప్రపంచకప్‌లో బంగ్లాదేశ్ ఆడకపోయినా.. ఆ జట్టు ప్లేయర్లకు మ్యాచ్ ఫీజులను చెల్లించాలంటూ కోరిందని సమాచారం. ఇది కాస్త విడ్డూరంగా అనిపిస్తుంది. వారు ఆడకపోయినా ఆడినట్లుగా భావించి పార్టిసిపేషన్ ఫీజును చెల్లించడం ఏంటంటూ ఐసీసీ అధికారులు ముక్కున వేలేసుకున్నట్లు సమాచారం. భవిష్యత్తులో ఐసీసీ టోర్నీలను బంగ్లాదేశ్‌లో హోస్ట్ చేసేలా హామీ ఇవ్వాలని పాకిస్తాన్ కోరినట్లు సమాచారం. 2026 టి20 ప్రపంచకప్ నుంచి బంగ్లాదేశ్ తప్పుకోవడంతో ఐసీసీ ఆగ్రహంతో ఉంది. కొన్నేళ్ల పాటు బంగ్లాదేశ్‌లో ఎటువంటి ఐసీసీ టోర్నీలను నిర్వహించకూడదనే ఉద్దేశంలో ఉన్నట్లు వార్తలు వచ్చాయి. ఈ నేపథ్యంలో పాకిస్తాన్ ఈ డిమాండ్ చేయడం విచిత్రం. ఈ మూడు డిమాండ్లతో బంగ్లాదేశ్ ప్రజల దృష్టిలో హీరోల్లా నిలవాలనే ఉద్దేశంలో పాకిస్తాన్ ఉన్నట్లు స్పష్టంగా అర్థం అవుతుంది. ఇదంతా రాజకీయ ఎత్తుగడలో భాగంగానే జరుగుతుంది. బంగ్లాదేశ్ క్రికెట్ బోర్డు తీసుకుంటున్న నిర్ణయాలను ఆ దేశ ప్లేయర్లే ఒప్పుకోవడం లేదు. గతంలో మాదిరి పాకిస్తాన్‌తో మ్యాచ్ అంటే ఎగబడి చూసే అభిమానులు ఇప్పుడు లేరు. పాకిస్తాన్‌తో మ్యాచ్ కంటే కూడా ఆస్ట్రేలియా, ఇంగ్లండ్, సౌతాఫ్రికా, న్యూజిలాండ్ లాంటి జట్లతో భారత్ ఆడుతుంటే చూసేందుకు అభిమానులు ఇష్టపడుతున్నారు. కాబట్టి.. పాకిస్తాన్ గొంతెమ్మ కోరికలను మన్నించకుంటేనే బాగుంటుంది. లేదటే ఐసీసీ మెడలు వంచినం.. అంటూ పాకిస్తాన్ ప్రచారం చేసుకోవడం ఖాయం.




## బ్రెట్ లీ తొలి హ్యాట్రిక్ వెరీ వెరీ స్పెషల్



పొట్టి ప్రపంచ కప్ 2026 ఇదివరకే మొదలైంది. తొలి రెండు రోజుల్లోనే హ్యాట్రిక్ వికెట్ ఫీట్ సైతం నమోదైంది. ఈసారి టోర్నమెంట్‌లో మొత్తం 20 జట్లు పాల్గొన్నాయి. 5 జట్లను ఓ గ్రూపుగా, మె-ొత్తం 20 జట్లను నాలుగు గ్రూపులుగా విభజించారు. లీగ్ దశలో, ప్రతి గ్రూప్ నుండి 2 టీమ్స్ సూపర్-8కి చేరుకుంటాయి. ఆ తర్వాత నాకౌట్ మ్యాచ్‌లు జరుగుతాయి. టీ20 ఫార్మాట్ బౌలర్లకు చాలా కష్టమైనది. బ్యాటర్లకు కలిసొచ్చే ఫార్మాట్ అని చెబుతుంటారు. కానీ ఈ పొట్టి పార్మాట్ వరల్డ్ కప్‌లోనూ అద్భుతాలు చేసి చూపించారు. టీ20 ప్రపంచ కప్‌లో కొంతమంది బౌలర్లు హ్యాట్రిక్ వికెట్ ఫీట్ సాధించారు. ఈ టోర్నమెంట్ ప్రారంభానికి ముందు, టీ20 ప్రపంచ కప్‌లో హ్యాట్రిక్ 8 మంది బౌలర్లు హ్యాట్రిక్ సాధించారు. ఇటీవల వెస్టిండీస్ కు చెందిన పేసర్ రొమారియో షెఫర్డ్ సైతం హ్యాట్రిక్ ఫీట్ తన ఖాతాలో వేసుకున్నాడు. ఐసీసీ టీ20 ప్రపంచ కప్ చరిత్రలో హ్యాట్రిక్ సాధించిన మొదటి బౌలర్ బ్రెట్ లీ. ఆస్ట్రేలియా మాజీ దిగ్గజ బౌలర్ బ్రెట్ లీ 2007లో బంగ్లాదేశ్‌తో జరిగిన మ్యాచ్‌లో ఈ ఫీట్ సాధించాడు. బ్రెట్ లీ తర్వాత, టీ20 ప్రపంచ కప్‌లో 14 సంవత్సరాల తర్వాత ఐర్లాండ్ ఆటగాడు కర్టిస్ క్యాంఫర్ హ్యాట్రిక్ వికెట్లు తీశాడు. క్యాంఫర్ 2021 టీ20 ప్రపంచ కప్‌లో నెదర్లాండ్స్‌తో జరిగిన మ్యాచ్‌లో ఈ రికార్డు సాధించాడు. టీ20 ప్రపంచ కప్ చరిత్రలో హ్యాట్రిక్ సాధించిన రెండవ బౌలర్‌గా కర్టిస్ క్యాంఫర్ నిలిచాడు. శ్రీలంక ఆల్ రౌండర్ వనిందు హసరంగా 2021 ప్రపంచ కప్‌లో హ్యాట్రిక్ సాధించాడు. హసరంగా ఈ ఫీట్‌ను దక్షిణాఫ్రికాతో జరిగిన మ్యాచ్‌లో సాధించాడు. ఇది పొట్టి ప్రపంచ కప్ చరిత్రలో మూడవ హ్యాట్రిక్. అదే ఏడాది ప్రపంచ కప్ లో దక్షిణాఫ్రికా ఫాస్ట్ బౌలర్ కగిసో రబాడా కూడా హ్యాట్రిక్ సాధించాడు. ఇంగ్లండ్‌తో జరిగిన మ్యాచ్‌లో సఫారీ పేసర్ రబాడ ఈ ఫీట్ సాధించాడు. ప్రపంచ కప్‌లో ఇది నాల్గవ హ్యాట్రిక్ వికెట్ ఫీట్. య-ునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ కి చెందిన కార్తీక్ మయప్పన్ ప్రపంచ కప్‌లో హ్యాట్రిక్ సాధించిన ఐదవ బౌలర్. మయప్పన్ ప్రపంచ కప్ 2022లో ఈ ఫీట్‌ను సాధించాడు. శ్రీలంకతో జరిగిన మ్యాచ్‌లో హ్యాట్రిక్ సాధించి చరిత్ర సృష్టించాడు. 2022లో ఐర్లాండ్ ఫాస్ట్ బౌలర్ జోష్ లిటిల్ హ్యాట్రిక్ వికెట్లు పడగొట్టాడు. న్యూజిలాండ్‌తో జరిగిన మ్యాచ్‌లో జోష్ లిటిల్ ఈ ఫీట్ సాధించాడు. ప్రపంచ కప్‌లో హ్యాట్రిక్ సాధించిన 6వ బౌలర్‌గా నిలిచాడు. ఆస్ట్రేలియా ఫాస్ట్ బౌలర్ పాట్ కమ్మిన్స్ 2024లో వరుసగా రెండు హ్యాట్రిక్ సాధించాడు. కమ్మిన్స్ మొదటి హ్యాట్రిక్ బంగ్లాదేశ్ జట్టుపై సాధించాడు. తర్వాతి మ్యాచ్‌లో ఆఫ్ఘనిస్తాన్‌పై సైతం హ్యాట్రిక్ వికెట్లు పడగొట్టి చరిత్ర సృష్టించాడు. వరుసగా రెండు హ్యాట్రిక్‌లు సాధించిన ఏకైక బౌలర్ కమ్మిన్స్. కానీ ప్రస్తుత టీ20 వరల్డ్ కప్‌నకు అతడు దూరమయ్యాడు. 2024లో ఇంగ్లాండ్ ఫాస్ట్ బౌలర్ క్రిస్ జోర్డాన్ హ్యాట్రిక్ సాధించాడు. అమెరికాతో జరిగిన మ్యాచ్‌లో జోర్డాన్ ఈ రికార్డు తన ఖాతాలో వేసుకున్నాడు. హ్యాట్రిక్ సాధించిన 8వ బౌలర్ క్రిస్ జోర్డాన్. టీ20 ప్రపంచకప్ 2026లో భాగంగా స్కాట్లాండ్‌తో జరిగిన మ్యాచ్‌లో రొమారియో షెఫర్డ్ హ్యాట్రిక్ వికెట్లు సాధించాడు. దాంతో వెస్టిండీస్ 35 పరుగుల తేడాతో స్కాట్లాండ్ మీద విజయం సాధించింది. అతడు ఒకే ఓవర్లో 4 వికెట్లు తీసి జట్టు విజయంలో కీలకపాత్ర పోషించాడు. టీ20 వరల్డ్ కప్ లో హ్యాట్రిక్ సాధించిన 9వ బౌలర్‌గా నిలిచాడు.

# జోరుగా మంత్రి పొన్నం చివరి దశ ప్రచారం

## అన్ని వార్డుల్లో కార్నర్ మీటింగులు, రోడ్ షోలు -- అభివృద్ధి పనులపై హామీలు





హుస్నాబాద్, జనత న్యూస్: హుస్నాబాద్ మున్సిపల్ ఎన్నికల ప్రచారం చివరి రోజు సోమవారం కాంగ్రెస్ పార్టీ తరఫున మంత్రి పొన్నం ప్రభాకర్ విస్తృతంగా ప్రచారం నిర్వహించారు. మున్సిపాలిటీ పరిధిలోని అన్ని వార్డుల్లో కార్నర్ మీటింగులు, రోడ్ షోలు నిర్వహిస్తూ కాంగ్రెస్ అభ్యర్థులకు మద్దతుగా ప్రజలను ఓటు వేయాలని కోరారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, 75 ఏళ్ల చరిత్రలో తొలిసారి హుస్నాబాద్‌కు మంత్రి పదవి దక్కిందని, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని పట్టణాన్ని జిల్లా కేంద్రాలకు ధీటుగా అభివృద్ధి చేసే దిశగా చర్యలు చేపట్టామని తెలిపారు. శాతవాహన యూనివర్సిటీ ఇంజనీరింగ్ కాలేజీ, 250 పడకల ఆసుపత్రి, పీజీ మెడికల్ కాలేజీ, కరీంనగర్--హుస్నాబాద్ నాలుగు లైన్ల రహదారి వంటి కీలక ప్రాజెక్టులు కొనసాగుతున్నాయని చెప్పారు. పట్టణ సుందరీకరణతో పాటు ఎల్లమ్మ చెరువు, కొత్త చెరువు, పల్లె చెరువు అభివృద్ధి, డ్రైనేజీ వ్యవస్థ మెరుగుదల, తాగునీటి సరఫరా బలోపేతం వంటి పనులు చేపట్టామని వివరించారు. మార్కెట్ యార్డులో రూ.8 కోట్లతో అదనపు నిర్మాణాలు చేపట్టినట్లు తెలిపారు. భారీ వర్షాల సమయంలో ధాన్యం తడవకుండా చర్యలు తీసుకున్నామని పేర్కొన్నారు. గౌరవెల్లి ప్రాజెక్ట్ పూర్తి చేసి ప్రాంతాన్ని సస్యశ్యామలం చేసే దిశగా కృషి చేస్తున్నామని, చౌటపల్లిలో ఇండస్ట్రియల్ పార్క్ ఏర్పాటు ద్వారా ఉపాధి అవకాశాలు పెంచుతామని హామీ ఇచ్చారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, సన్న బియ్యం పంపిణీ, ఇందిరమ్మ ఇళ్లు, రేషన్ కార్డుల పంపిణీ వంటి సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నామని తెలిపారు. “హుస్నాబాద్ అభివృద్ధికి మరింత బలం అవసరం. అందుకే మున్సిపాలిటీలో 20కి 20 కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించాలి. అప్పుడు ముఖ్యమంత్రి వద్దకు వెళ్లి మన అవసరాలు నేరుగా తీసుకెళ్లగలుగుతాం” అని మంత్రి ప్రజలను కోరారు. హుస్నాబాద్ అభివృద్ధి చరిత్రలో నిలిచిపోయేలా పని చేస్తున్నామని, కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసి అభివృద్ధిని ఆశీర్వదించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

# ఇందుర్తిలో ఘనంగా యాలాల మల్లికార్జున స్వామి జాతర



చిగురుమామిడి,జనత న్యూస్:చిగురుమామిడి మండలం ఇందుర్తి గ్రామంలో శ్రీ యాలాల మల్లికార్జున స్వామి జాతరను సోమవారం యాదవ కులస్థులు భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. ఉదయం నుంచే చుట్టుపక్కల గ్రామాల నుంచి పెద్ద సంఖ్యలో భక్తులు తరలివచ్చి స్వామివారిని దర్శించుకున్నారు. భక్తులు బోనాలు సమర్పించి మొక్కులు చెల్లించడంతో పాటు ప్రత్యేక పూజలు నిర్వహించారు. పంటలు బాగా పండాలని, ప్రజలు సుఖసంతోషాలతో ఉండాలని స్వామివారిని ప్రార్థించారు. ఆలయం ముందు నిర్వహించిన స్వామివారి కళ్యాణం, ఒగ్గు పూజారులు వేసిన మల్లన్న పట్నాలు, అగ్నిగుండాలు, మల్లన్న స్వామి చరిత్రను వివరిస్తూ చెప్పిన ఒగ్గు కథ భక్తులను విశేషంగా ఆకట్టుకున్నాయి. ఈ సందర్భంగా లక్ష్మీ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్, సీనియర్ జర్నలిస్టు గాదె రఘునాథ్ రెడ్డి ఆలయ కమిటీ సభ్యులతో కలిసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ అభివృద్ధికి తమవంతు సహకారం అందిస్తామని సర్పంచ్ చింతపూల నరేందర్ తెలిపారు. ఐదవ వార్డు సభ్యుడు నడిగొట్టు కిరణ్ 108 కొబ్బరికాయలు కొట్టి మొక్కులు చెల్లించారు. ఈ కార్యక్రమంలో యాదవ సంఘ నాయకులు సంధావేణి మల్లయ్య, చెన్నవేని వెంకట్, పోతరవేని బాలయ్య, కొమురయ్య, ముక్కెర బిక్షపతి, యువకులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# హుస్నాబాద్ అభివృద్ధి అంటే బీఆర్ఎస్...

## పట్టణానికి కొత్త రూపు బీఆర్ఎస్ హయాంలోనే : వొడితల సతీష్‌కుమార్





హుస్నాబాద్, జనత న్యూస్: హుస్నాబాద్ పట్టణ అభివృద్ధి బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలోనే సాధ్యమైందని మాజీ ఎమ్మెల్యే వొడితల సతీష్‌కుమార్ పేర్కొన్నారు. మున్సిపల్ ఎన్నికల చివరి రోజు ప్రచారంలో భాగంగా పట్టణంలోని అన్ని వార్డుల్లో విస్తృతంగా పర్యటించి ఆయన బీఆర్ఎస్ అభ్యర్థులకు మద్దతుగా ఓట్లు అభ్యర్థించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, కాంగ్రెస్ ప్రభుత్వం రెండున్నరేళ్ల పాలనలో హుస్నాబాద్‌కు చెప్పుకోదగ్గ అభివృద్ధి పనులు జరగలేదని విమర్శించారు. గత పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో పట్టణం రూపురేఖలు పూర్తిగా మారాయని, రోడ్ల విస్తరణ, మాతాశిశు ఆసుపత్రి, ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధి, నూతన మున్సిపాలిటీ భవనం, సమీకృత ప్రభుత్వ కార్యాలయాలు, పాలిటెక్నిక్ కళాశాల, గురుకుల పాఠశాలలు వంటి కీలక పనులన్నీ బీఆర్ఎస్ హయాంలోనే జరిగాయని గుర్తు చేశారు. సంక్షేమ పథకాల అమలులో తెలంగాణను దేశానికే ఆదర్శంగా నిలిపిన ప్రభుత్వం బీఆర్ఎస్ అని, రైతులను రాజులుగా మార్చిన నాయకుడు కేసీఆర్ అని కొనియాడారు. పార్టీలకతీతంగా అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందించిన ప్రభుత్వం బీఆర్ఎస్ మాత్రమేనని తెలిపారు. ప్రస్తుతం ఉన్న కాంగ్రెస్ మంత్రి పాత పనులకు శంకుస్థాపనలు చేస్తూ కాలం గడుపుతున్నారని, మాటలే తప్ప చేతల్లో పనులు కనిపించడం లేదని విమర్శించారు. తెలంగాణకు ఇంటి పార్టీ బీఆర్ఎస్ మాత్రమేనని, ప్రజలకు నిజమైన అండగా నిలిచేది బీఆర్ఎస్ ఒక్కటేనని పేర్కొన్నారు. గతంలో బీఆర్ఎస్ ప్రభుత్వంలో హుస్నాబాద్‌ను ఎలా అభివృద్ధి చేశామో, మళ్లీ రాబోయే రోజుల్లో ఇంకా గొప్పగా అభివృద్ధి చేస్తామని హామీ ఇచ్చారు. మున్సిపల్ ఎన్నికల్లో 20కి 20 వార్డుల్లో బీఆర్ఎస్ అభ్యర్థులను కారు గుర్తుపై ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని పట్టణ ప్రజలను కోరారు. హుస్నాబాద్ గడ్డ తెలంగాణ గడ్డ అని మరోసారి నిరూపించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

## హుస్నాబాద్ మున్సిపల్ ఎన్నికల

# ఏర్పాట్లపై కలెక్టర్ పరిశీలన



హుస్నాబాద్, జనత న్యూస్:2వ సాధారణ మున్సిపల్ ఎన్నికలు 2026 ప్రక్రియలో భాగంగా హుస్నాబాద్ మున్సిపల్ ఎన్నికలకు సంబంధించి చేపట్టిన ఏర్పాట్లను జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ కె. హైమావతి సోమవారం సాయంత్రం క్షేత్రస్థాయిలో పరిశీలించారు.మున్సిపల్ పరిధిలోని తెలంగాణ మోడల్ స్కూల్, జూనియర్ కళాశాలలో ఏర్పాటు చేసిన పోలింగ్ మెటీరియల్ డిస్ట్రిబ్యూషన్ సెంటర్, రిసెప్షన్ సెంటర్, కౌంటింగ్ హాల్, స్ట్రాంగ్ రూమ్ ఏర్పాట్లను ఆమె పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, రాష్ట్ర ఎన్నికల నియమావళి ప్రకారం రేపు (10వ తేదీ) జరిగే పోలింగ్ మెటీరియల్ డిస్ట్రిబ్యూషన్ ప్రక్రియ సజావుగా జరిగేలా అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని ఆదేశించారు.పోలింగ్, పోలీస్ సిబ్బందికి మధ్యాహ్న భోజనం విషయంలో ఎలాంటి అసౌకర్యం కలగకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు.పోలింగ్ రోజున మొత్తం 40 పోలింగ్ స్టేషన్లలో ప్రశాంతంగా ఓటింగ్ జరిగేలా ముందస్తు ఏర్పాట్లు చేయాలని, ఎక్కడైనా సమస్య తలెత్తిన వెంటనే స్పందించాలని అధికారులను ఆదేశించారు.రిసెప్షన్ ప్రక్రియ పూర్తయ్యాక బ్యాలెట్ బాక్సులను స్ట్రాంగ్ రూమ్‌లో భద్రపరిచి సీలింగ్ అనంతరం 24/7 గట్టి బందోబస్తు కల్పించాలని పోలీస్ అధికారులకు సూచించారు.ఈ నెల 13న జరగనున్న కౌంటింగ్‌కు సంబంధించి 12వ తేదీన అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని, కౌంటింగ్ ప్రక్రియపై సిబ్బందికి స్పష్టమైన అవగాహన కల్పించాలని తెలిపారు.కౌంటింగ్ సిబ్బందికి ఏవైనా సందేహాలు తలెత్తితే వారి కరదీపికలో పేర్కొన్న మార్గదర్శకాల ప్రకారం పరిష్కరించాలని సూచించారు.ఎన్నికలు సజావుగా జరిగేందుకు మున్సిపల్, రెవెన్యూ, పోలీస్ శాఖలు సమన్వయంతో పనిచేయాలని కలెక్టర్ ఆదేశించారు.ఈ కార్యక్రమంలో ఆర్డీవో రామ్మూర్తి, మున్సిపల్ కమిషనర్ మల్లికార్జున్, ఏసీపీ సదానందం, తహసిల్దార్ లక్ష్మారెడ్డి తదితర అధికారులు పాల్గొన్నారు.

# హుస్నాబాద్‌లో ప్రలోభాల ఆరోపణలు

## ప్రచారం ముగిసిన తర్వాత రాత్రివేళల్లో కదలికలు

హుస్నాబాద్, జనత న్యూస్: హుస్నాబాద్ మున్సిపల్ ఎన్నికల ప్రచారం ముగియడంతో ఎన్నికల వేడి కొత్త దశలోకి చేరింది. ప్రచార కార్యక్రమాలు ముగిసిన తర్వాత కొన్ని వార్డుల్లో ఓటర్లను ప్రభావితం చేసేందుకు నగదు, మద్యం, ఇతర ప్రలోభాలు వినియోగిస్తున్నారన్న ఆరోపణలు స్థానికంగా వినిపిస్తున్నాయి. గెలుపు కోసం కొన్ని రాజకీయ వర్గాలు అనైతిక మార్గాలను ఆశ్రయిస్తున్నాయన్న చర్చ కొనసాగుతోంది. మున్సిపాలిటీ పరిధిలోని కొన్ని ప్రాంతాల్లో రాత్రివేళల్లో అనుమానాస్పద కదలికలు కనిపిస్తున్నాయని స్థానికులు చెబుతున్నారు. ఓటర్ల జాబితాలను ఆధారంగా చేసుకుని ఇంటింటికీ నగదు, మద్యం సరఫరా జరుగుతుందన్న ప్రచారం సాగుతోంది. ఓటుకు వేల రూపాయల వరకు ఇవ్వబడుతున్నాయన్న వార్తలు వినిపిస్తున్నాయి. అయితే ఈ అంశాలపై అధికారికంగా నిర్ధారణ కాలేదని, అధికారులు పర్యవేక్షణ కొనసాగిస్తున్నట్లు సమాచారం. ప్రచారం ముగిసిన తర్వాత ఎన్నికల నియమావళి ప్రకారం బయటి వ్యక్తులు వెళ్లిపోవాల్సి ఉన్నా, కొన్ని ప్రాంతాల్లో కార్యకలాపాలు కొనసాగుతున్నాయన్న అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. అభ్యర్థుల బలాబలాలు, స్థానిక రాజకీయ పరిస్థితులను బట్టి ఓటర్లను ప్రభావితం చేసే ప్రయత్నాలు జరుగుతున్నాయన్న అభిప్రాయాలు వినిపిస్తున్నాయి. ప్రజల సమస్యలను పరిష్కరిస్తామని హామీ ఇవ్వాల్సిన సమయంలో ప్రలోభాల రాజకీయాలు ప్రబలడం ప్రజాస్వామ్యానికి అనుకూలం కాదని పౌర సమాజ ప్రతినిధులు పేర్కొంటున్నారు. ఎన్నికలు స్వేచ్ఛగా, నిష్పక్షపాతంగా జరిగేలా కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని వారు కోరుతున్నారు. ఈ విషయాలపై అధికారికంగా నిర్ధారణ కాలేదు. ఎన్నికలు ప్రశాంతంగా, పారదర్శకంగా నిర్వహించేందుకు ప్రత్యేక బృందాలు పర్యవేక్షణ కొనసాగిస్తున్నాయని అధికారులు తెలిపారు.

# పేద రైతు మల్లారెడ్డినే గెలిపించండి



తిమ్మాపూర్, జనతా న్యూస్ : కరీంనగర్ కార్పొరేషన్ ఎన్నికల్లో అల్గునూరు ఎనిమిదో డివిజన్ లో పేద రైతు, కాంగ్రెస్ అభ్యర్థి గోపు మల్లారెడ్డిని అఖండ మెజార్టీతో గెలిపించాలని మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ కోరారు. అల్గునూరు లోని పలువార్డుల్లో భారీ ర్యాలీ అనంతరం చౌరస్తావద్ద ఏర్పాటు చేసిన సభలో ఆయన మాట్లాడారు. అక్రమ మార్గంలో ఆస్తులు, డబ్బు సంపాదించిన వ్యక్తి ఒకవైపు, పేద రైతుబిడ్డ మరో వైపు పోటీ పడుతున్నారని, అల్గునూరు ప్రజలు విజ్ఞతను ప్రదర్శించి పేదింటి బిడ్డ మల్లారెడ్డికే ఓట్లేసి గెలిపించాలని డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ కోరారు. గోపు మల్లారెడ్డి గెలుపులో అల్గునూరు ప్రజలు భాగస్వాములు కావాలన్నారు. కాంగ్రెస్ అభ్యర్థిని గెలిపిస్తే తప్పకుండా అభివృద్ధిని చేసి చూపిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు బండారి రమేష్, శ్రీగిరి రంగారావు, రాజేందర్ రెడ్డి, రమణా రెడ్డి, శ్రీనివాస్ రావు, సల్ల రవీందర్, తదితరులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ ప్రచారంలో కన్నీళ్లు

**అలుగునూరులో ఆడబిడ్డల మద్దతు**



తిమ్మాపూర్, జనతా న్యూస్ : కరీంనగర్ మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల ప్రచార చివరి రోజు న అలుగునూర్ 8వ డివిజన్‌లో రాజకీయ ప్రచారం కంటే ఆడబిడ్డల మనసులు చలించిన పరిస్థితి కనిపించింది. బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి కాల్వ మల్లేశం కు మద్దతుగా నిర్వహించిన ప్రచారంలో పార్టీ పెద్దలు పాల్గొని కారు గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని ప్రజలను కోరారు. అయితే ప్రచారం ముగిసే సమయంలో అభ్యర్థి భార్య కాల్వ స్వప్న మాట్లాడారు. మేము రెండు సార్లు ఓడిపోయామని, అయినా మీ తీర్పును ఏనాడు తప్పు పట్టలేదని, సేవా చేస్తూనే ఉన్నామని, ఒక్కసారి మా మీద నమ్మకం పెట్టి అవకాశం ఇవ్వాలని ఏడుస్తూ తన కొంగు పట్టుకుని ఓట్లు అడగడం అక్కడున్న మహిళల గుండెల్ని తాకింది. ఆ మాటలు వినగానే సభలో చాలామంది మహిళలు కన్నీళ్లు ఆపుకోలేక ఈసారి గెలుపు మీదే బిడ్డా అంటూ ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీ బోయినపల్లి వినోద్ కుమార్ మాజీ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ మాట్లాడుతూ బీఆర్ఎస్ హయాంలోనే అభివృద్ధి జరిగిందని, మళ్లీ కారు గుర్తుకు ఓటు వేసి కాల్వ మల్లేశంని గెలిపిస్తే తప్పకుండా అందుబాటులో ఉండి సేవ చేస్తాడని తెలిపారు. మల్లేశం పదవి లేకున్నా పనులు చేశాడని తెలిపారు. స్వంత డబ్బులతో అభివృద్ధి చేస్తాడని అన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు జీవి రామకృష్ణారావు, మాజీ ఎమ్మెల్సీ నారదాసు లక్ష్మణ్ రావు, పార్టీ మండల అధ్యక్షులు రావుల రమేష్, రాష్ట్ర నాయకులు కేతిరెడ్డి దేవేందర్ రెడ్డి, పాక్స్ మాజీ చైర్మన్ స్వామి రెడ్డి, డివిజన్ అధ్యక్షులు సల్ల మహేందర్, వివిధ మండలాల అధ్యక్షులు, సర్పంచులు, పార్టీ నాయకులు, అలుగునూర్ డివిజన్ మహిళలు పెద్దఎత్తున పాల్గొన్నారు.

# గన్నేరువరంలో ఆర్థిక అక్షరాస్యత కార్యక్రమం

**కేవైసీపై ప్రత్యేక అవగాహన సదస్సు**



కరీంనగర్, జనత న్యూస్: రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా సూచనల మేరకు ఫిబ్రవరి 9 నుంచి 13 వరకు దేశవ్యాప్తంగా నిర్వహిస్తున్న ఆర్థిక అక్షరాస్యత వారోత్సవాల్లో భాగంగా గన్నేరువరంలో కేవైసీపై ప్రత్యేక అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా కార్యక్రమాన్ని ఉద్దేశించి డీఆర్‌డీఓ శ్రీధర్ మాట్లాడుతూ డిజిటల్ లావాదేవీలను సురక్షితంగా వినియోగించాలని సూచించారు. లీడ్ జిల్లా మేనేజర్ ఆంజనేయులు మాట్లాడుతూ కేవైసీ నవీకరణ, సెంట్రల్ కేవైసీ, మనీ మ్యూల్ మోసాలపై ప్రజలకు అవగాహన కల్పించారు. తెలియని లింకుల ద్వారా కేవైసీ ప్రక్రియ చేయకూడదని, సులభంగా డబ్బు వస్తుందనే ఆశతో రిస్క్ తీసుకోవడం ప్రమాదకరమని హెచ్చరించారు. నాబార్డ్ జిల్లా అభివృద్ధి మేనేజర్ జయప్రకాష్ సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించగా, తెలంగాణ గ్రామీణ బ్యాంక్ ప్రతినిధి విజయ్ సింగ్ బ్యాంకు ఖాతాలను సురక్షితంగా వినియోగించుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో గన్నేరువరం సర్పంచ్ లక్ష్మీనర్సు, స్థానిక ప్రజాప్రతినిధులు, వివిధ గ్రామాల సర్పంచులు, ఇండియన్ బ్యాంక్ మేనేజర్, తెలంగాణ గ్రామీణ బ్యాంక్ మేనేజర్, జిల్లా సహకార బ్యాంక్ మేనేజర్, ఆర్థిక అక్షరాస్యత కేంద్రం ప్రతినిధులు ఆనంద్, వినయ్, సురేందర్, నితిన్ తదితరులు పాల్గొన్నారు.

# మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో 163 బీఎన్ఎస్ఎస్ సెక్షన్ అమలు

**గుమిగూడటంపై నిషేధం: పోలీసు కమిషనర్ గౌస్ ఆలం**



కరీంనగర్, జనత న్యూస్, ఫిబ్రవరి 9: జిల్లాలో మున్సిపల్ కార్పొరేషన్, మున్సిపల్ ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు కరీంనగర్ పోలీసు కమిషనరేట్ పరిధిలో 163 బీఎన్ఎస్ఎస్ సెక్షన్ (గతంలో 144 సెక్షన్) అమలు చేస్తూ పోలీసు కమిషనర్ గౌస్ ఆలం ఉత్తర్వులు జారీ చేశారు. ఈ ఉత్తర్వుల ప్రకారం కరీంనగర్ నగరం సహా చొప్పదండి, హుజూరాబాద్, జమ్మికుంట మున్సిపాలిటీల పరిధిలో ఐదుగురు లేదా అంతకంటే ఎక్కువ మంది వ్యక్తులు గుమిగూడటంపై నిషేధం విధించారు. ఫిబ్రవరి 10వ తేదీ ఉదయం 6 గంటల నుంచి 12వ తేదీ ఉదయం 6 గంటల వరకు ఈ నిషేధాజ్ఞలు అమల్లో ఉంటాయని పోలీసులు తెలిపారు. చట్టబద్ధమైన సమావేశాలు లేదా కార్యక్రమాలు నిర్వహించాల్సి వస్తే సంబంధిత అధికారుల నుంచి ముందస్తు అనుమతి తీసుకోవడం తప్పనిసరి అని కమిషనర్ స్పష్టం చేశారు. ఎన్నికల ప్రక్రియకు ఎలాంటి ఆటంకం కలగకుండా, శాంతిభద్రతలను కాపాడేందుకు ప్రజలు పోలీసు శాఖకు సహకరించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ ఉత్తర్వులను ఉల్లంఘించిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని పోలీసులు హెచ్చరించారు. ప్రజా శాంతి భద్రతల పరిరక్షణతో పాటు స్వేచ్ఛాయుత ఎన్నికలు నిర్వహించడమే ఈ ఆంక్షల ప్రధాన ఉద్దేశమని కమిషనర్ తెలిపారు.

# “ప్రాథమిక అభ్యాస అధ్యయనం (ఎఫ్ఎల్ఎస్) మోడల్ పరీక్షలు నిర్వహించాలి”

## జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి



కరీంనగర్, జనత న్యూస్: ప్రాథమిక పాఠశాల విద్యార్థుల చదువు సామర్థ్యాన్ని అంచనా వేసే “ప్రాథమిక అభ్యాస అధ్యయనం (ఎఫ్ఎల్ఎస్)”లో భాగంగా విద్యార్థులకు నమూనా పరీక్షలు నిర్వహించాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి సూచించారు. కరీంనగర్ రూరల్ మండలం దుర్శేడు మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల, గోపాలపూర్ మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాలను కలెక్టర్ సందర్శించారు. ఈ సందర్భంగా మూడో తరగతి విద్యార్థులతో గణితం, ఆంగ్ల పాఠాలను చదివించారు. ప్రాథమిక అభ్యాస అధ్యయనానికి సంబంధించిన నమూనా ప్రశ్నాపత్రాల్లోని ప్రశ్నలను అడిగి విద్యార్థుల ప్రతిభను అంచనా వేశారు. ప్రతి విద్యార్థితో పాఠం చదివిస్తూ స్పష్టంగా, అర్థవంతంగా చదివే విధానంపై సూచనలు ఇచ్చారు. విద్యార్థుల నోటుబుక్స్‌ను పరిశీలించి రాత తీరు, నేర్చుకునే స్థాయిని సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని పాఠశాలల్లో యాదృచ్ఛిక విధానంలో ఎఫ్ఎల్ఎస్ పరీక్షలు నిర్వహించబడతాయని, అందువల్ల ప్రతి విద్యార్థిని సమగ్రంగా సిద్ధం చేయాలని ఉపాధ్యాయులకు సూచించారు. తరచూ నమూనా పరీక్షలు నిర్వహించి విద్యార్థుల అభ్యాస స్థాయిని మెరుగుపరచాలని ఆదేశించారు. మండల విద్యాధికారులు ఈ అంశంపై నిరంతరం సమీక్ష నిర్వహించి ఉపాధ్యాయులకు మార్గనిర్దేశం చేయాలని తెలిపారు. విద్యా సంవత్సరం ముగియడానికి తక్కువ సమయం మాత్రమే ఉండటంతో ప్రతి విద్యార్థిపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని, కఠినమైన పాఠాల బోధనకు ప్రాధాన్యత ఇవ్వాలని ఉపాధ్యాయులను కలెక్టర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో విద్యాశాఖ నాణ్యత సమన్వయకర్త అశోక్ రెడ్డి, మండల విద్యాధికారి వాసవి తదితరులు పాల్గొన్నారు.

# కలెక్టర్ వినూత్న చొరవ ఫలితం

**18 నెలల్లోనే 22 మంది ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు టెడ్ ఎడ్ శిక్షణ**



కరీంనగర్, జనత న్యూస్: ప్రభుత్వ పాఠశాల విద్యార్థులను ప్రపంచ వేదికలపై నిలబెట్టాలనే లక్ష్యంతో కరీంనగర్ జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి చేపట్టిన టెడ్ ఎడ్ శిక్షణా కార్యక్రమం విశేష ఫలితాలను అందుకుంది. కేవలం 18 నెలల్లోనే 22 మంది ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు శిక్షణ పూర్తి చేసి తమ ప్రసంగాలను విజయవంతంగా అందించడంతో ఈ కార్యక్రమం ప్రత్యేకంగా నిలిచింది. అక్టోబర్ 2024లో పారమిత విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ ఇ. ప్రసాద్ రావుతో కుదిరిన ఒప్పందం ప్రకారం మూడు సంవత్సరాల్లో 20 మంది విద్యార్థులకు శిక్షణ ఇవ్వాల్సి ఉండగా, నిర్ణీత గడువుకు ముందుగానే 22 మంది విద్యార్థులు శిక్షణ పూర్తి చేశారు. ఈ విద్యార్థుల ప్రసంగాలను టెడ్ ఎడ్ ప్రధాన కార్యాలయం ఆమోదించినట్లు అధికారులు తెలిపారు. విద్యార్థులు కనబరిచిన ప్రతిభపై జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి ఆనందం వ్యక్తం చేశారు. ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు కూడా అంతర్జాతీయ స్థాయిలో ప్రతిభ చాటగలరని ఈ కార్యక్రమం ద్వారా నిరూపితమైందని పేర్కొన్నారు. ఈ విజయాన్ని కొనసాగిస్తూ కార్యక్రమాన్ని మరింత విస్తరించేందుకు ఫిబ్రవరి 9న కలెక్టర్ కార్యాలయంలో పారమిత విద్యాసంస్థల ప్రతినిధులతో మరో ఒప్పందం కుదిరింది. ఈ ఒప్పందం ప్రకారం వచ్చే రెండేళ్లలో మరో 30 మంది ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు శిక్షణ ఇవ్వనున్నారు. 2026లో 15 మంది, 2027లో మరో 15 మంది విద్యార్థులను ఎంపిక చేయనున్నారు. పాఠశాల, మండల, జిల్లా స్థాయిల్లో ఎంపిక ప్రక్రియ నిర్వహించబడనుండగా, శిక్షణ, వసతి తదితర ఖర్చులను పారమిత విద్యాసంస్థలు తమ సామాజిక బాధ్యత నిధుల ద్వారా భరిస్తున్నాయి. ఈ కార్యక్రమాన్ని అదనపు కలెక్టర్ మరియు జిల్లా విద్యాశాఖ అధికారి అశ్విని తానాజీ అభినందించారు. కార్యక్రమంలో పారమిత డైరెక్టర్ హన్మంతరావు, సహాయ సమన్వయకర్త అశుతోష్ తదితరులు పాల్గొన్నారు.

# పోలింగ్ సందర్భంగా ప్రచారంపై నిషేధం

**పోలింగ్, కౌంటింగ్ రోజుల్లో మద్యం దుకాణాలు మూసివేత: కలెక్టర్ పమేలా సత్పతి**

కరీంనగర్, జనత న్యూస్, ఫిబ్రవరి 9: మున్సిపల్ ఎన్నికల పోలింగ్ ప్రక్రియ నేపథ్యంలో రాష్ట్ర ఎన్నికల సంఘం నియమావళి ప్రకారం ఈ నెల 9వ తేదీ సాయంత్రం 5 గంటల నుంచి ప్రచార కార్యక్రమాలపై నిషేధం అమలులోకి వస్తుందని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ పమేలా సత్పతి తెలిపారు. ఎన్నికలు ముగిసేంత వరకు ఈ ఆంక్షలు కొనసాగుతాయని పేర్కొన్నారు. 48 గంటల నిశ్శబ్ద కాలంలో ఎవరూ బహిరంగంగా ఎన్నికల ప్రచారం చేయరాదని ఆమె స్పష్టం చేశారు. ఎన్నికల ప్రక్రియను సజావుగా నిర్వహించేందుకు ఎఫ్ఎస్‌టి, ఎస్ఎస్‌టి, ఎంసీసీ బృందాలు, పోలీసు అధికారులు అప్రమత్తంగా ఉండి కట్టుదిట్టమైన నిఘా కొనసాగించాలని సూచించారు. మున్సిపల్ ఎన్నికల పోలింగ్ దృష్ట్యా ఈ నెల 9వ తేదీ సాయంత్రం 5 గంటల నుంచి 11వ తేదీ పోలింగ్ ముగిసేంత వరకు మద్యం దుకాణాలను మూసివేయాలని సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేసినట్లు తెలిపారు. అదేవిధంగా ఓట్ల లెక్కింపు సందర్భంగా ఈ నెల 13న కూడా మద్యం దుకాణాలు మూసివేయాలని, కౌంటింగ్ ముగిసేంత వరకు డ్రై డే అమల్లో ఉంటుందని కలెక్టర్ పేర్కొన్నారు.

# పోలింగ్ రోజున పబ్లిక్ హాలిడే

**జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ పమేలా సత్పతి**

కరీంనగర్, జనత న్యూస్, ఫిబ్రవరి 9: రాష్ట్ర ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు మున్సిపల్ ఎన్నికల పోలింగ్ నేపథ్యంలో జిల్లాలో పోలింగ్ నిర్వహించే కేంద్రాల్లో ఈ నెల 10, 11 తేదీల్లో (పోలింగ్‌కు ముందు రోజు, పోలింగ్ రోజు) సెలవు ప్రకటించినట్లు జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ పమేలా సత్పతి తెలిపారు. జిల్లాలో పోలింగ్ కేంద్రాలుగా ఉన్న విద్యాసంస్థలు, ప్రభుత్వ కార్యాలయాలకు ఈ సెలవులు వర్తిస్తాయని ఆమె పేర్కొన్నారు. అదేవిధంగా చట్ట ప్రకారం ప్రభుత్వ, ప్రైవేట్ కార్యాలయాలు, కార్పొరేషన్లు, సంస్థలలో పనిచేసే ఉద్యోగులు తమ ఓటు హక్కును వినియోగించుకునేందుకు పోలింగ్ రోజైన ఈ నెల 11న ప్రత్యేక సెలవు వర్తిస్తుందని కలెక్టర్ స్పష్టం చేశారు. ఎన్నికలు ప్రశాంతంగా, సజావుగా జరిగేలా సంబంధిత శాఖలు అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు.

# ఆధ్యాత్మిక వ్యాఖ్యలపై స్పందనలు

**సామరస్యానికి భంగం కలగకుండా జాగ్రత్తలు అవసరం: కొన్ని వర్గాలు**

హైదరాబాద్, జనత న్యూస్: ఇటీవల ఒక ప్రముఖ ఆధ్యాత్మిక గురువు చేసిన వ్యాఖ్యలపై కొన్ని హిందూ మత, సామాజిక వర్గాల నుంచి అభ్యంతరాలు వ్యక్తమవుతున్నాయి. ఈ వ్యాఖ్యలు సంప్రదాయాల మధ్య అపార్థాలకు దారితీయవచ్చని వారు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. సంబంధిత వర్గాలు విడుదల చేసిన ప్రకటనల్లో, శైవ--వైష్ణవ సంప్రదాయాలు పరస్పర గౌరవంతో కొనసాగుతున్నాయని, భిన్న అభిప్రాయాలు ఉన్నప్పటికీ సమాజంలో ఐక్యత దెబ్బతినకుండా చూసుకోవాలని కోరాయి. మతపరమైన విషయాల్లో బాధ్యతాయుతంగా మాట్లాడటం అవసరమని, సమాజంలో శాంతి, సామరస్యాన్ని కాపాడేలా ఆధ్యాత్మిక నాయకులు ముందుకు రావాలని సూచించాయి. కొన్ని సంఘాలు, పండితులు మాట్లాడుతూ హిందూ ధర్మం అనేక సంప్రదాయాల సమాహారమని, పరస్పర గౌరవం, సహనం ప్రధాన విలువలని పేర్కొన్నారు. భిన్నాభిప్రాయాలు చర్చల ద్వారానే పరిష్కరించుకోవాలని, సామాజిక మాధ్యమాల్లో ఉద్రిక్తతలకు దారితీసే వ్యాఖ్యలను నివారించాలని పిలుపునిచ్చారు. ఈ అంశంపై సంబంధిత వర్గాల నుంచి మరిన్ని స్పందనలు వచ్చే అవకాశం ఉందని, మతపరమైన చర్చలు సమన్వయంతో సాగితే సమాజానికి మేలు జరుగుతుందని పలువురు అభిప్రాయపడుతున్నారు. ప్రజలు శాంతి, సామరస్యాన్ని కాపాడాలని, అపోహలకు తావివ్వకుండా బాధ్యతాయుతంగా వ్యవహరించాలని పౌర సమాజ ప్రతినిధులు కోరుతున్నారు.

# అభివృద్ధి.. ఆధ్యాత్మికం.. ఆదర్శం నినాదాలతో బండి సంజయ్ ప్రచారం

## అభ్యర్థుల గెలుపు బాధ్యతలు భుజాన వేసుకుని విస్తృతంగా పర్యటనలు



కరీంనగర్, జనత న్యూస్: మున్సిపల్ ఎన్నికల ప్రచారం ముగిసిన నేపథ్యంలో జిల్లాలో ప్రధాన రాజకీయ పార్టీల ప్రచార సరళి విశేషంగా కనిపించింది. ఈ క్రమంలో కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ జిల్లాలోని మున్సిపాలిటీల్లో విస్తృతంగా పర్యటిస్తూ భారతీయ జనతా పార్టీ అభ్యర్థుల గెలుపు కోసం విభిన్న శైలిలో ప్రచారం నిర్వహించారు. అభివృద్ధి, ఆధ్యాత్మికం, ఆదర్శ పాలన అనే మూడు అంశాలను ప్రధానంగా ప్రస్తావిస్తూ ప్రజల్లోకి వెళ్లారు. జిల్లాలోని మున్సిపాలిటీల్లో ప్రతి డివిజన్, వార్డులో రోడ్‌షోలు, కార్నర్ మీటింగులు నిర్వహిస్తూ అభ్యర్థులకు మద్దతు కోరారు. కేంద్ర ప్రభుత్వ నిధులతో చేపట్టిన అభివృద్ధి పనులు, పట్టణాల్లో మౌలిక వసతుల విస్తరణ, ప్రజా సేవల మెరుగుదలపై ఆయన ప్రసంగాల్లో ప్రత్యేకంగా ప్రస్తావించారు. కేంద్రంతో సమన్వయం చేసి తీసుకువచ్చిన నిధులతో జరిగిన పనులను ప్రజలకు వివరించారు. ఆధ్యాత్మిక అంశాలపైనా దృష్టి సారిస్తూ ఆలయాల అభివృద్ధి, కొత్త దేవాలయాల నిర్మాణంపై స్థానిక ప్రజల అభిప్రాయాలను తెలుసుకున్నారు. అలాగే పట్టణాల్లో అవినీతి, అక్రమాలు అరికట్టేందుకు పారదర్శక పాలన అవసరమని, స్థానిక సంస్థల్లో బీజేపీకి అవకాశం ఇస్తే ఆదర్శవంతమైన పాలన అందిస్తామని హామీ ఇచ్చారు. ప్రచారంలో బండి సంజయ్ ఉదయం నుంచి రాత్రివరకు కార్యకర్తలతో కలిసి పర్యటిస్తూ అభ్యర్థుల గెలుపు కోసం శ్రమించినట్లు పార్టీ వర్గాలు పేర్కొన్నాయి. పార్టీ కార్యక్రమాల సమన్వయం, ప్రచార సామగ్రి పంపిణీ, సమావేశాల నిర్వహణలో ఆయన చురుకుగా వ్యవహరించారని తెలిపారు. అనేక ప్రాంతాల్లో ఆయన సమావేశాలకు ప్రజలు పెద్ద ఎత్తున హాజరైనట్లు పేర్కొన్నారు. మొత్తంగా ఈసారి ప్రచారంలో అభివృద్ధి, ఆధ్యాత్మికత, పారదర్శక పాలన అంశాలను ప్రస్తావిస్తూ బీజేపీ అభ్యర్థులకు మద్దతు కోరినట్లు పార్టీ నాయకులు తెలిపారు. ఎన్నికల ఫలితాలపై ప్రజలు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు.



# కాంగ్రెస్ అభ్యర్థులకు మద్దతుగా మంత్రి శ్రీధర్ బాబు ప్రచారం

### సంక్షేమ పథకాల విస్తరణపై హామీలు



కరీంనగర్, జనత న్యూస్: మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో భాగంగా 11వ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి శ్రీమతి ఆకుల నర్మదా నర్సయ్య, రవీందర్‌లకు మద్దతుగా వినాయకనగర్‌లో నిర్వహించిన సమావేశానికి రాష్ట్ర ఐటీ మరియు పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు హాజరయ్యారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు వెలిచాల రాజేందర్ రావు, సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే ఆరెపల్లి మోహన్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ఆరు గ్యారంటీలతో పాటు పేదలకు మరిన్ని సంక్షేమ పథకాలు అందించేందుకు ప్రభుత్వం ఆలోచన చేస్తోందన్నారు. 200 యూనిట్ల ఉచిత విద్యుత్, అర్హులైన కుటుంబాలకు రేషన్ కార్డులు, కుటుంబ సభ్యులందరికీ సన్నబియ్యం పంపిణీ వంటి చర్యలను ప్రభుత్వం చేపడుతోందని పేర్కొన్నారు. ఆరోగ్యశ్రీ కింద ఉచిత వైద్య సహాయ పరిమితిని రూ.5 లక్షల నుంచి రూ.10 లక్షలకు పెంచినట్లు తెలిపారు. ఇల్లు లేని నిరుపేదలకు గృహాలు అందించేందుకు కృషి చేస్తామని, కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపిస్తే స్థానిక సమస్యల పరిష్కారానికి మరింత వేగంగా చర్యలు తీసుకుంటామని చెప్పారు. కేంద్రంలో బీజేపీ పాలనలో బంగారం, వెండి ధరలు పెరిగి సాధారణ ప్రజలకు భారంగా మారాయని విమర్శించారు. పట్టణాభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల అమలుకు కాంగ్రెస్ పార్టీకి మద్దతు ఇవ్వాలని, మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించాలని మంత్రి ప్రజలను కోరారు. ఎన్నికల్లో ప్రతి పౌరుడు తన ఓటు హక్కును వినియోగించుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

# విటమిన్ లేదా మినరల్ ట్యాబ్లెట్లను వాడుతున్నారా..?

### అయితే ఈ విషయాలను తెలుసుకోవాల్సిందే..!



సాధారణంగా మనం అనారోగ్యానికి గురైనప్పుడు వైద్యుడిని సంప్రదించి వారు సూచించిన ప్రకారం మందులను, సప్లిమెంట్స్ ను వాడుతూ ఉంటాం. కానీ నేటి కాలంలో చాలా మంది ప్రజలు ఎటువంటి సూచనలు, ప్రిస్క్రిప్షన్ వంటివి లేకుండానే మందులను తీసుకుంటున్నారు. ఇలా చేయడం వల్ల మనకు అనేక దుష్ప్రభావాలు కలిగే అవకాశం కూడా ఉంది. మనకు మనమే రోగాన్ని నిర్ధారణ చేసుకుని మందులు వేసుకోవడం వల్ల మందుల మోతాదు పెరిగిపోవడమే కాకుండా అవి ఇతర మందులతో కలిసి అనారోగ్యానికి దారి తీసే అవకాశం ఉంది. కనుక దీర్ఘకాలిక అనారోగ్య సమస్యలకు మందులు వాడే ముందు వాటి మోతాదును, ప్రభావాలను తెలుసుకోవడానికి వైద్యుడిని సంప్రదించడం చాలా అవసరం.

### వీటిని రోజూ తీసుకోవాలి..

అనారోగ్యాన్ని తగ్గించడంలో మందులను తీసుకునే మోతాదు, సమయం ప్రభావం ఎంతో ఉంటుందని వైద్యులు చెబుతున్నారు. భోజనం తరువాత తీసుకోవడం వల్ల కొన్ని మందుల శోషణ పెరుగుతుంది. అలాగే కొన్ని మందులను మనం క్రమం తప్పకుండా రోజూ తీసుకోవాల్సి ఉంటుంది. ఇలాంటి మందులను తగిన సమయంలోనే తీసుకోవాల్సి ఉంటుందని ఇవన్నీ తెలియకుండా మనం మందులను తీసుకోవడం వల్ల అనారోగ్య సమస్యలు తగ్గకపోగా కొత్త అనారోగ్య సమస్యలు తలెత్తే అవకాశం ఉందని వైద్యులు హెచ్చరిస్తున్నారు. కొందరు విటమిన్లకు సంబంధించిన సప్లిమెంట్స్ ను తీసుకుంటూ ఉంటారు. అయితే కొన్ని నీటిలో కరిగే, కొవ్వులో కరిగే విటమిన్లు ఉంటాయి. విటమిన్ సి తో పాటు బి విటమిన్లు నీటిలో కరిగే విటమిన్లు. కనుక ఇవి మూత్రం ద్వారా రోజూ విసర్జించబడతాయి. కనుక నీటిలో కరిగే విటమిన్లను క్రమం తప్పకుండా తీసుకోవాల్సి ఉంటుంది.

### ఏ సమయంలో అయినా సరే.. కానీ..?

చాలా వరకు విటమిన్లను రోజులో ఏ సమయంలోనైనా, ఆహారంతో లేదా ఆహారం లేకుండా తీసుకోవచ్చు. అయితే ఆస్కార్బిక్ ఆమ్లాన్ని ఆహారంతో తీసుకోవడం వల్ల గ్యాస్ వంటి సమస్యలు వచ్చే అవకాశం ఉంది. అదే విధంగా చాలా మంది ఐరన్ సప్లిమెంట్స్ ను తీసుకుంటూ ఉంటారు. ఖాళీ కడుపుతో ఐరన్ సప్లిమెంట్స్ ను తీసుకోవచ్చు. అయితే ఇది కొందరిలో కడుపు నొప్పిని కలిగిస్తుంది. అలాంటి సమయంలో ఏదైనా తిన్న తరువాత తీసుకోవాలి. అయితే క్యాల్షియం ఎక్కువగా ఉండే పాలు వంటి ఆహారాలను తీసుకున్న తరువాత ఐరన్ సప్లిమెంట్స్ ను తీసుకోవడం వల్ల శరీరం ఐరన్‌ను ఎక్కువగా గ్రహించదు. మెగ్నీషియం సప్లిమెంట్స్ ను కూడా చాలా మంది తీసుకుంటూ ఉంటారు. వీటిని ఎక్కువగా రాత్రిపూట తీసుకుంటారు. నిద్ర నాణ్యతను పెంచుకోవడానికి రాత్రిపూట మెగ్నీషియం సప్లిమెంట్స్ ను తీసుకుంటారు.

### అన్నీ ఒకేసారి వద్దు..

ఒకేసారి క్యాల్షియం, జింక్, మెగ్నీషియం సప్లిమెంట్స్ ను కలిపి తీసుకోకూడదు. వీటిని వైద్యుడి సూచన మేరకు ఏ సమయంలో తీసుకోవడం మంచిదో తెలుసుకుని తీసుకోవాలి. ఇక రోజులో అనేక సప్లిమెంట్స్ తీసుకునే వారు గందరగోళానికి గురవుతూ ఉంటారు. అలాంటి వారు రోజూ ఎంత మోతాదులో ఏయే సప్లిమెంట్స్‌ను తీసుకుంటున్నామో, ఏ సమయంలో తీసుకుంటున్నామో ఒక రికార్డులో నమోదు చేసుకోవాలి. ఇలా చేయడం వల్ల సప్లిమెంట్స్ తీసుకునే విషయంలో గందరగోళం లేకుండా ఉంటుంది. మందులు లేదా సప్లిమెంట్స్ ఏవైనా కూడా వైద్యుడిని సంప్రదించిన తరువాత తీసుకోవడమే మన ఆరోగ్యానికి మంచిది. కనుక ఎవరూ కూడా వారి సొంతంగా మందులను, సప్లిమెంట్స్ ను తీసుకోకపోవడమే మంచిదని వైద్యులు సూచిస్తున్నారు.

# ఉదయాన్నే ఇలా చేస్తే.. రోజంతా ఫ్రెష్‌గా ఉంటారు!



పేగు ఆరోగ్యాన్ని నిర్లక్ష్యం చేయడం వల్ల దీర్ఘకాలిక సమస్యలు, వ్యాధులు వచ్చే అవకాశాలు ఉంటాయి. ఆరోగ్య నిపుణుల ప్రకారం.. ఉదయం నిద్రలేచిన వెంటనే కొన్ని సాధారణ అలవాట్ల వల్ల పేగులు శుభ్రంగా ఉంటాయి. ఈ సులభమైన మార్నింగ్ చిట్కాలను పాటిస్తే ఆరోగ్యంగా ఉండటంతోపాటు రోజంతా ఉత్సాహంగా ఉండవచ్చని నిపుణులు సూచిస్తున్నారు.

### గోరువెచ్చని నీరు తాగాలి..

రాత్రంతా నిద్ర తర్వాత శరీరానికి నీటి కొరత ఉంటుంది. అందువల్ల ఉదయం గోరువెచ్చని నీరు తాగడం మంచిది. ఖాళీ కడుపుతో గోరువెచ్చని నీరు తాగితే జీర్ణవ్యవస్థ యాక్టివ్ అవుతుంది.

### తేలికపాటి వ్యాయామం..

ఉదయం 10--15 నిమిషాలు వాకింగ్, యోగా లేదా స్ట్రెచింగ్ చేయడం వల్ల శరీరంలోని కండరాలు యాక్టివ్ అవుతాయి. గ్యాస్, ఉబ్బరం సమస్యలు తగ్గుతాయి.

### ఫైబర్ ఫుడ్స్..

ఓట్స్, పండ్లు, చియా గింజలు, ధాన్యాలు వంటివి పేగులకు చాలా మంచివి. ఇవి జీర్ణక్రియను మెరుగుపరుస్తాయి, మలబద్ధకం రాకుండా చూస్తాయి.

### ప్రోటీన్..

గుడ్లు, పెరుగు, పన్నీర్, టోఫు లాంటి ప్రోటీన్ ఆహారాలు కడుపును బలంగా ఉంచుతాయి. రక్తంలో చక్కెర స్థాయిని కూడా నియంత్రిస్తాయి.

### అల్లం టీ లేదా నిమ్మకాయ నీరు..

అల్లం టీ కడుపు ఉబ్బరాన్ని తగ్గిస్తుంది. నిమ్మకాయ కలిపిన గోరువెచ్చని నీరు కూడా జీర్ణక్రియకు సహాయపడుతుంది.

### సూర్యకాంతి..

ఉదయం 10--15 నిమిషాలు సూర్యరశ్మిలో నిలబడండి. విటమిన్ డి పెరిగి జీర్ణక్రియ, రోగనిరోధక శక్తి మెరుగుపడుతుంది.

# బిర్యానీ ఆకు కేవలం సువాసనకే కాదు.. ఆరోగ్యానికి ఎంతో మంచిది



భారతీయ వంటగదిలో మసాలా దినుసులకు ఉన్న ప్రాధాన్యత అంతా ఇంతా కాదు. అందులోనూ బిర్యానీ అనగానే ముందుగా గుర్తుకు వచ్చేది బిర్యానీ ఆకు (Bay Leaf). బిర్యానీ, పులావ్‌లో రుచీ, సువాసనకు బిర్యానీ ఆకు తప్పకుండా వాడుతారు. ఈ చిన్న ఆకులో గుమ గుమలాడే సువాసనే కాదు, అద్భుతమైన ఔషద గుణాలు కూడా ఉన్నాయి.. దీన్ని పూర్వకాలం నుంచి ఆయుర్వేదంలో వాడుతున్నారు.

### 1. జీర్ణ వ్యవస్థకు ప్రాణవాయువు:

ప్రస్తుతం చాలా మంది ఎదుర్కొనే ప్రధాన సమస్య అజీర్ణం. బిర్యానీ ఆకులో ఉండే కొన్ని రకాల ఎంజైమ్‌లు ఆహారం త్వరగా జీర్ణం కావడానికి తోడ్పడతాయి. కడుపు ఉబ్బరం, గ్యాస్ వంటి ఇబ్బందులను తగ్గిస్తుంది. అందుకే ఫంక్షన్స్ లో తినే భోజనాల్లో బిర్యానీ ఆకు తప్పకుండా ఉండాల్సిందే.

### 2. మధుమేహానికి సహజ ఔషధం:

రక్తంలో చక్కెర స్థాయిలను క్రమబద్ధీకరించడంలో బిర్యానీ ఆకు అద్భుతంగా పనిచేస్తుంది. ఇది శరీరంలో ఇన్సులిన్ సామర్థ్యాన్ని పెంచుతుంది. టైప్ - 2 మధుమేహంతో బాధపడేవారికి తమ ఆహారంలో ఈ ఆకును క్రమంగా చేర్చుకోవడం వల్ల గ్లూకోజ్ స్థాయిని నియంత్రణలో ఉంచుకోవచ్చు.

### 3. గుండె ఆరోగ్యం:

మన గుండె ఆరోగ్యాన్ని మెరుగుపరిచే 'రుటిన్', 'కాఫిక్ యాసిడ్' వంటి పోషకాలు బిర్యానీ ఆకులో పుష్కలంగా ఉన్నాయి. ఇవి చెడు కొలెస్ట్రాల్‌ను తొలగించి, గుండె రక్తనాళాలను బలోపేతం చేస్తాయి. తద్వారా గుండె జబ్బుల ముప్పు తగ్గుతుంది.

### 4.ఒత్తిడిని తగ్గిస్తుంది:

నేటి సమాజంలో చాలా మందికి మానసిక ఒత్తిడి సాధారణమైపోయింది. బిర్యానీ ఆకులో ఉండే 'లైనాలూల్' అనే పదార్థం ఒత్తిడిని కలిగించే హార్మోన్లను తగ్గిస్తుంది. రాత్రిపూట బిర్యానీ ఆకు వేసిన టీ తాగడం వల్ల మనసు ప్రశాంతంగా మారి, హాయిగా నిద్ర పడుతుంది.

### 5.కీళ్ల నొప్పుల నుంచి ఉపశమనం:

బిర్యానీ ఆకులో యాంటీ ఇన్‌ఫ్లమేటరీ (వాపు నిరోధక) గుణాలు ఉన్నాయి. దీని నుంచి తీసిన నూనెను కీళ్ల నొప్పులు లేదా బెణుకులు ఉన్న చోట రాస్తే నొప్పి నుంచి తక్షణమే ఉపశమనం లభిస్తుంది.

EDITED, PRINTED PUBLISHED AND OWNED BY YAMSANI SHIVA KUMAR, PRINTED AT SRI BALAJI PRINTING PRESS, H.NO : 4-4-85, KARIMNAGAR-504001 DISTRICT TELANGANA PUBLISHED AT H.NO:6-2-7A, HANMANWADA, JAGITYAL, VIL & MDL.DIST.KARIMNAGAR 506327 EDITOR : YAMSANI SHIVA KUMAR RNI NO: TELTEL/2014/55206, CELL NO: 79-89867251 Email: janathadaily@gmail.com